౧౪౫. మధ్యమావతి—ఆది

పల్లవి

వేంకటేశ నిను సేవింపను పది-వేల కనులు కావలెనయ్యా ॥ వేం ॥

అనుపల్లవి

పంకజాక్ష పరిపాలిత మునిజన-భావకమగు దివ్య రూపమును గొన్న ॥

చరణములు

ఎక్కువ నీవని దిక్కులు పొగడగ-అక్కరగొని మదిసొక్కి కనుంగొన-
నిక్కము నీవే గ్రక్కున బ్రోవు త-ళుక్కని మెరసే చక్క తవముగల॥
ఏనోము ఫలమో నీ నామామృత-పానము యను సోపానము దొరికెను-
శ్రీనాయక పరమానంద నీసరి-గానము శోభాయమానాంఘ్రులు గల॥
యోగి హృదయమున నీవే గతియను జన-భాగధేయ వర భోగీశ శయన-
భాగవతప్రియ త్యాగరాజనుత-నాగాచలముపై బాగుగ నెలకొన్న॥ వేం॥

౧౪౬. మణిరంగు—ఆది

పల్లవి

రానిది రాదు సురాసురులకైన ॥ రా ॥

అనుపల్లవి

పోనిది పోదు-భూసురులకైన ॥ రా ॥

చరణము

దేవేంద్రునికి సుదేహము పూర్వ-దేవుండ్లకమృతము అభావమే గాని-
ఆవనచర బాధ లామునులకే గాని-
పావన త్యాగరాజ భాగ్యమా శ్రీరామా ॥ రా ॥

౧౪౭. ఫలమంజరి—దేశాది

పల్లవి

సనాతన పరమపావన-ఘనఘన వర్ణ కమలానన ॥ స ॥

అనుపల్లవి

తనవాడనే యభిమానము-దైవమైన నీకేల కల్గదో ॥ స ॥

చరణము

రాజాధిపాన్వయ సాగర-రాజు నీవై వెలసిల్లితే-
తేజరిల్లగా కృప జూతువే-యీజగాన త్యాగరాజ సన్నుత ॥ స ॥

౧౪౮. మధ్యమావతి—ఆది

ప ల్ల వి

శరణు శరణనుచు మొరలనిడిన నా-గిరములన్ని పరియాచకమానా॥

అ ను ప ల్ల వి

శరజనయన పరమపురుష నిన్నను-సరణాతో కరుణాతో మరిమరి ॥

చ ర ణ ము లు

తరము తరము తరము గాక కాకా-సురుడు సురుల నరయ నెగగా[illegible]
శరభవర కుమరుని బాణమనుచును-నెరచి జరగ మరల తా[illegible]గని గా-
పిరిబడి సరగున శరణను మాత్రము-నిరవుగను రజతగిరి నాథావల్లు-
వరమగు బిరుదున సరసత మెచ్చను-కరుణను స్థిరముగ వరమిచ్చిన నిను ॥
మునుపు మనసున నాసూయలను తపో-
ధనుడు వినయమునను ద్రౌపతిని శో-
ధనము ఘనముగ నిజమున సేయ దృఢ-మునను తనమదిని శరణనగానే-
ఘనికరమున వేగన నీవెంతో చన-నృప మునులు సుజనులు సురాసుర-
గణము లవనిపాల నరులు పొగడను-వనజనయన లఘువున బ్రోచిన నిను॥
మదిని బెదరు సుదతిని గని నీదు-పదములు దయను ధరలోను బ్రోచె-
గదర మదజన దళనాపఘన జిత-మదన బుధజనధన త్యాగరాజ-
హృదయకుముద జలజధర సంహరణా-రిదమన సదమలరదనముసి మనో-
సదన శుభద నను ముదమున బ్రోవుము-
సదయుడ కొదవల నదలింపుము నిను ॥ శ ॥

౧౪౯. ఆభోగి—దేశాది

ప ల్ల వి

నన్ను బ్రోవ నీ కింత తామసమా-నాపై నేరమేమి బల్కుమా॥న॥

అ ను ప ల్ల వి

చిన్ననాడె నీ చెలిమి కలుగ కోరి-చింతింప లేదా శ్రీరామ ॥ న ॥

చ ర ణ ము

నిజదాస వరులగు తమ్ములతో-నీవు బాగ బుట్టగలేదా-
గజరాజరక్షక తనయులలో-కనిపించ లేదా త్యాగరాజనుత ॥ న ॥

౧౫౦. ఆభోగి—ఆది

పల్లవి

మనసు నిల్ప శక్తి లేకపోతే-మధుర ఘంట విరుల పూజేమి జేసును॥

అనుపల్లవి

ఘన దుర్మదుడై తామునిగితే-కావేరి మందాకిని యెటు బ్రోచును ॥

చరణము

సోమిదమ్మ సొగసు గాండ్ల కోరితే-సోమయాజి స్వర్గార్హుడౌనే-
కామ క్రోధుడు తపంబొనర్చితే-గాచి రక్షించునో త్యాగరాజనుత ॥

౧౫౧. కళానిధి—దేశాది

పల్లవి

చిన్న నాడె నా చై బట్టితివి ॥ చి ॥

అనుపల్లవి

ఎన్నరాని ఊడిగము గైకొని-యెంతో నన్ను పాలనము సేతునని ॥

చరణము

ఇట్టి వేళ విడనాడుదా మన్నో-యేలుకొందునని యెంచినావో తెలియ-
గుట్టు బ్రోవవే సుగుణ వారినిధి-గొప్ప దైవమా త్యాగరాజనుత॥ చి॥

౧౫౨. హుసేని—ఆది

పల్లవి

రామా నిన్నే నమ్మినాను నిజముగ సీతా ॥ రా ॥

అనుపల్లవి

కామజనక కమనీయవదన నను-కావవే కారుణ్యజలధే ॥ రా ॥

చరణములు

సారసామాది వేదసార సంతత బుధవిహార రాజిత ముక్తా-
హార కనక కేయూరధర సుగుణ పారావార సురాధిపారాధితపద ॥
ధీర సుజన హృత్పంజరకీర నీపదభక్తి మాకీర మదన సుందరా-
కార దనుజసంహార దుష్టజనదూర రఘుకులోద్ధార ధార ॥ రా ॥
రాజరాజ వందిత భూజనాయక సురసమాజ శ్రీకర త్యాగ-
రాజ మానస సరోజ కుసుమ దినరాజ పత్రి రధరాజ తనయశ్రీ॥ రా॥

౧౫౩. మంజరి—ఆది

పల్లవి

పట్టి విడువరాదు నాచై బట్టి విడువ రాదు ॥ ప ॥

అనుపల్లవి

పుట్టిన నాడే నిజభక్తిని మెడ-గట్టి గట్టు చెదరక బ్రోచి చై ॥ ప ॥

చరణము

నిత్యానిత్యములను బోధించి-కృత్యాకృత్యములను దెలిపించి-
ప్రత్యేకుడ నీవని కనిపించి-భృత్యుడైన త్యాగరాజు చై ॥ ప ॥

౧౫౪. శ్రీరంజని—రూపక

పల్లవి

సొగసుగా మృదంగ తాళము జతగూర్చి నిను-
సొక్క జేయు ధీరుడెవ్వడో ॥ సొ ॥

అనుపల్లవి

నిగమశిరోర్థము కల్గిన-నిజ వాక్కులతో స్వర శుద్ధముతో ॥ సొ ॥

చరణము

యతి విశ్రమ సద్భక్తివి రీతి ద్రాక్షరస నవరస యుత-
కృతిచే భజియించే యుక్తి త్యాగరాజుని తరమా శ్రీరామ ॥ సొ ॥

౧౫౫. శ్రీరంజని—ఆది

పల్లవి

మారుబల్క కున్నావేమిరా-మా మనోరమణ ॥ మా ॥

అనుపల్లవి

జారచోర భజన జేసితినా సాకేతసదన॥ మా ॥

చరణము

దూరభారమందు నా హృద-యారవిందమందు నెలకొను-
దారి నెరిగి సంతసిల్లినట్టి త్యాగరాజనుత ॥ మా ॥

౧౫౬. శ్రీరంజని—ఆది

పల్లవి

బ్రోచేవా రెవరే రఘుపతి ॥ బ్రో ॥

అనుపల్లవి

నినువినా॥ శ్రీరామా నెనరున॥ సకలలోక నాయక॥ వరవత నీ సరి ॥

చ ర ణ ము లు

దేవేంద్రాదులు మెచ్చుటకు లంక-దయుతో దానమొసంగి సదా ॥
వాలి నొక్క కోలనేసి రవి-బాలుని రాజుగ గావించి జూచి ॥ బ్రో ॥
మునిసనంబు జూడ వెంట చని ఖల-మారీచాదుల హతంబు చేసి॥బ్రో॥
భవాబ్ధి తరుణోపాయము నేరని త్యాగరాజుని కరంబిడి ॥ బ్రో ॥

౧౫౭. శ్రీరంజని—దేశాది

ప ల్ల వి

భువిని దాసుడనే పేరాసచే-బొంకులాడితినా బుధమనోహర ॥ భు ॥

అ ను ప ల్ల వి

అవివేక మానవుల కోరికోరి-అష్టత్రోవ తొక్కితినా బ్రోవవే॥ భు॥

చ ర ణ ము

చాల సౌఖ్యము కష్టము నిను-జాలి జెందితినా సరివారిలో-
పాలముంచినా నీటముంచినా-పదములేగతి త్యాగరాజనుత ॥ భు ॥

౧౫౮. శ్రీరంజని—దేశాది

ప ల్ల వి

సరి యెవ్వరే శ్రీజానకీ నీ ॥ స ॥

అ ను ప ల్ల వి

పరమాత్మునికై గడిదేరి సదా-సిరులిచ్చుటకు చేరి కొల్చిన నీ॥ స ॥

చ ర ణ ము

వనమందు భయంకరమైన తా-వున సిల్తనని మనుసు దెలిసి-
కనకాంగి యందంబున రాజసుఖంబును-కల్ల జేసితివే త్యాగరాజనుత॥

౧౫౯. కాపి—ఆది

ప ల్ల వి

ఇంత సౌఖ్యమని నే జెప్పజాలా-ఎంతో ఏమో ఎవరికి దెలుసునో ॥

అ ను ప ల్ల వి

దాంత సీతాకాంత కరుణా-స్వాంత ప్రేమాఖులకే దెలుసును గాని॥

చ ర ణ ము

స్వర రాగ లయ సుధారస మందు-వర రామ నామమనే కండ చ-
క్కెర మిశ్రము జేసి భుజించే శం-కరునికి దెలుసును త్యాగరాజ వినుత॥

౧౬౦. కాపి—రూపక

పల్లవి

రామ రఘుకుల జలనిధి-సోమ లోకాభి రామ ॥ రా ॥

అనుపల్లవి

తామర చూలికినైనను-నీ మహిమలు దెలియ వశమా ॥ రా ॥

చరణములు

శరణాగత జనరక్షక-సురపాల ముఖజిత సుధా-
కర నిన్ను విభీషణుడు-శరణనగా నే-
సురముని జనవైరి సహో-దరు డనుచును నెంచక నీ-
బిరుదులు పొగడగ లంకా-పురపతిగా జేసిన శ్రీ ॥ రా ॥
సుర పూజిత పద నీదు-వరరూపము గన జాలక-
గిరిజా రిపుహర శం-కర సౌమిత్రి-
ధరజానిల తనయ విభా-కరసుత దశవదనానుజ-
భరతులు పొగడగ తొమ్మిది-గురికి దివ్య దృష్టిచ్చిన ॥ రా ॥
జలజారుణ చరణాసుర-జలదానుగ శ్రీరఘుకుల-
తిలకాదృతగుణ శుభములు-గల త్యాగరాజ-
కులపావన కలియుగ మను-జులకును నీ తారకము ని-
ఖిల నేత్రుని చేతను నీ-వుల బల్కను గా జేసిన ॥ రా ॥

౧౬౧. కాపి—రూపక

పల్లవి

నిత్యరూప యెవరి పాం-డిత్య మేమి నడుచురా ॥ ని ॥

అనుపల్లవి

సత్యమైన యాజ్ఞ మీఱ-సామర్థ్యము గలదా ॥ ని ॥

చరణము

భాను పగలు రేయి రత్న-సానుజుట్ట డా-
పూని శేషు డమిత భార-భూమి మోయడా-
వీనులందు కాశీపతి-నీ నామము బల్కడా-
మాని త్యాగరాజ వినుత-మహిమాస్పదమగు నీ ముందర ॥ ని ॥

౧౬౨. దర్బారు—ఆది

పల్లవి

ముందు వెనక నిరుపక్కల తోడై-మురహర హర రారా॥ ముం॥

అనుపల్లవి

ఎందుగాన నీ యందమువలె రఘు-నందన వేగమె రారా॥ ముం॥

చరణములు

చండ భాస్కర కులాబ్ధి చంద్ర కో-దండ పాణివై రారా-
అండగొలుసు సౌమిత్రి సహితుడై-అమిత పరాక్రమ రారా॥ ముం॥
ఓగజరక్షక ఓరాజకుమార-ఓంకారసదన రారా-
భాగవతప్రియ బాగ బ్రోవవయ్య-త్యాగరాజనుత రారా॥ ముం॥

౧౬౩. దర్బారు—ఆది

పల్లవి

నారద గురుసామి ఇకనైన న-న్నాదరింప వేమీ ఈ కరుణేమి॥ నా॥

అనుపల్లవి

సారెకు సంగీత యోగ నైగమ-పారంగతుడైన పరమ పావన॥

చరణము

ఇతిహాస పురాణాగమ చరితము-లెవరి వల్ల కలిగె-
పతిని దానిమివ్వ బుద్ధి సత్య-భామ కెటుల కలిగె-
ద్యుతిజిత శరదాభ్ర నిను వినా ముని-యతుల కెవరు కలిగె-
క్షితిని త్యాగరాజ వినుత న-మ్మితి చింత దీర్చి ప్రహ్లాదుని బ్రోచిన॥

౧౬౪. దర్బారు—ఆది

పల్లవి

యోచనా కమల-లోచన నన్ను బ్రోవ॥ యో॥

అనుపల్లవి

సూచన తెలియక నోరుల-యాచన సేతుననుచు నీకు-
తోచెన ద్యుతివిజితాయుత వి-రోచన నన్ను బ్రోవ నింక॥ యో॥

చరణము

కేచన నిజభక్త నిచయ పాప వి-మోచన గల బిరుదు లెల్ల కని ని-
న్నే చనకృత విపినచర వరాభి-షేచన త్యాగరాజ పూజిత॥ యో॥

౧౬౫. కాపి—ఆది

పల్లవి

అన్యాయముసేయకరా రామ న-
న్నన్యునిగా జూడకురా నాయెడ రామ ॥ అ ॥

అనుపల్లవి

ఎన్నో తప్పులు గలవారిని రా-జన్య నీవు బ్రోచినావు గనుకను॥ అ ॥

చరణము

జడభరతుడు జింక శిశువునెత్తి-బడలిక దీర్చగ లేదా-
కడలిని మునిగిన గిరి నొక-కూర్మము కాపాడగ లేదా-
పుడమిని పాండవ ద్రోహిని ధర్మ-పుత్రుని బ్రోవగ లేదా-
నడిమిప్రాయమున త్యాగరాజనుత-నా పూర్వజు బాధ దీర్ప లేదా ॥

౧౬౬. దర్బారు—త్రిపుట

పల్లవి

ఎందుండి వెడలితివో-ఏవూరో నే తెలియ-ఇపుడైన దెలుపవయ్య ॥

అనుపల్లవి

అంద చందము వేరే నడత లెల్ల త్రిగు-
ణాతీతమై యున్న దేగాని శ్రీరామ ॥ ఎం ॥

చరణము

చిటుకంటె నపరాధ చయముల తగిలించే-శివలోకముగాదు-
వటరూపుడై బలిని వంచించి యణచువాని-వైకుంఠముగాదు-
విట వచనములాడి శిరము ద్రుంపబడ్డ-విధిలోకము గాదు-
ధిటవు ధర్మము సత్యము మృదు భాషలు గలుగు-
దివ్యరూప త్యాగరాజ వినుత నీ ॥ వెం ॥

౧౬౭. దర్బారు—ఆది

పల్లవి

రామ లోభమేల నను-రక్షించుపట్ల నీ కింత శ్రీ ॥ రా ॥

అనుపల్లవి

సోమార్క-లోచన సుగుణ-సుత్రామాదులెల్ల నవ్వరా ॥ రా ॥

చ ర ణ ము లు

శరణను కొన్న కాకా-సురుని రావణుని సో-
దరుని బ్రోవ లేద-సరగున కరిని గాచిన శ్రీ ॥ రా ॥
గతి లేని వేళ ద్రౌ-పది వేగమె కృష్ణాయన-
అతి ప్రేమతో నేచేసిన-మతి నేడెందు బోయెనో ॥ రా ॥
డేగకై మేనొసంగ-రాఘువాన్వయంబున-
బాగ జన్మించి శ్రీ-త్యాగరాజంటే శ్రీ ॥ రా ॥

౧౬౮. దర్బారు—చాపు

ప ల్ల వి

ఏల తెలియలేరు పూర్వ-మేలాగున జేసి.రో రామయ్య ॥ ఏ ॥

అ ను ప ల్ల వి

బాల శశాంక కళాలంకృత నుత-సీలవర్ణ కరుణాలయ నీ మహిమ ॥

చ ర ణ ము లు

బాల తనమున శూలధరుని వి-శాల ధనువును లీలగా భూ-
పాలకులు కనకేల విరిచి కు-శాలుగా శ్రీ న్నేలిన ని ॥ న్నే ॥
నాలుగొకపదివేల కంచు ర-థాల సురరిపు మూలబలముల-
లీలగా నొక కోలనేసి-కాల యమ పురపాలు జేసిన ॥ దే ॥
రాజశేఖరునీ జగతిలో-రాజసంబున పూజ సేయు-
రాజులను గజరాజులను మృగ-రాజ త్యాగరాజనుత ని ॥ న్నే ॥

౧౬౯. దర్బారు—ఆది

ప ల్ల వి

ఏది నీ బాహుబల పరాక్రమ-మెన్నాళ్లే కెన్నాళ్లు ॥ ఏ ॥

అ ను ప ల్ల వి

ఆదిదేవ నిజదాసులకు కన-యాసయుండగ కరివరద ॥ ఏ ॥

చ ర ణ ము లు

కరమున మెరసే శరచాపము యా-కలి కొనలేదా-
మురహార శోణిత పానము బహు దిన-ములు గాలేదా వాదా ॥ ఏ ॥
సరస భూసుర బాధల కని రో-సము రాలేదా-
మొరలిడగా యోగ నిద్దుర నిలిపి-మోము జూప రాదా వాదా ॥ ఏ ॥

వరసదప్పు బుద్ధులు నీచులకు-వచ్చినది తెలియదా-
నెరపు లేక తిరిగేరు చాలనుచు-వేగమే శ్రీత్యాగరాజ సన్నుత ॥ ఏ ॥

౧౭౦. దర్బారు—చాపు

పల్లవి

పరిపాలయ మాం కోదండ పాణే-పావనా శ్రిత చింతామణే ॥ ప॥

అనుపల్లవి

సరిసిజభవ నుతచరణ సరోజ-సాకేత సదన దశరథ తనూజ ॥ ప ॥

చరణములు

శేషాధిప వరభూషణ వాగ్వి-శేష కృత నామ ఘోష జనిత సం-
తోష రవిజ సంభాషణ నతజన-పోషణ శుభకర వేష నిర్దోష ॥ ప ॥
సత్యసంధ వరభృత్య పాలకా-దిత్య కులోత్తమ సత్యజనావన-
అత్యంత సుందర నృత్య జనప్రియ-స్తుత్య సుచారిత్ర నిత్యోత్సవరూప ॥
సాగరమద దమనాగారినుత చర-ణ గణపతి హృదయాగార పాలన-
జాగరూక శరణాగత వత్సల-త్యాగరాజ నుత నాగారి తురగ ॥ ప ॥

౧౭౧. నాయకి—రూపక.

పల్లవి

కనుగొను సౌఖ్యము-కమలజుకైన కల్గునా ॥ క ॥

అనుపల్లవి

వనజ నైరియగు రాముని-దయ కల్గిన యతని వినా ॥ క ॥

చరణము

తనువొకచో మనసొకచో-తగిన వేషమొకచో నిడి-
జనుల నేచువారికి-జయమానే త్యాగరాజు ॥ క ॥

౧౭౨. నాయకి—ఆది

పల్లవి

నీ భజనగాన రసికుల నే-నెందు గానరా రామ ॥ నీ ॥

అనుపల్లవి

శ్రీభవసరోజాసనాది-శచీ మనోరమణ వంద్య ఇలలో ॥ నీ ॥

చరణము

సగుణ నిర్గుణపు నిజదబ్బరలను-షణ్మతముల మర్మ మష్టసిద్ధుల-
వగలు జూచి సంతసిల్ల గంటిని-వరానన త్యాగరాజ వినుత ॥ నీ ॥

౧౭౩. నాయకి—ఝంప

పల్లవి

దయలేని బ్రతుకేమి-దాశరథి రామ ॥ ద ॥

అనుపల్లవి

వయసు నూరైన యీ-వసుధనేలిన గాని ॥ ద ॥

చరణము

రాజాధిరాజ రతిరాజ శతలావణ్యా-పూజ జపముల వేళపొందుగా నెదుట-
రాజిల్లి లోకాంతరంగ మర్మము దెలిసి-
రాజ సేయని త్యాగరాజ సన్నుత నీదు ॥ ద ॥

౧౭౪. జయమనోహరి—ఆది

పల్లవి

శ్రీరమ్యాచిత్తాలంకార-స్వరూపా బ్రోవుము ॥ శ్రీ ॥

అనుపల్లవి

మారారి దేవేంద్ర పితా-మహాద్యష్టదిక్పాల సేవ్య ॥ శ్రీ ॥

చరణము

పురేశారి జీవాపహార వర-సోదర ధరాపా శ్రీపా-
కరానంద నే నీవలెగా-నరా త్యాగరాజ వినుత ॥ శ్రీ ॥

౧౭౫. జయమనోహరి—రూపక

పల్లవి

నీ భక్తి భాగ్య సుధా-నిధి నీదేదే జన్మము ॥ నీ ॥

అనుపల్లవి

భూభారము గాని సుర-భూసురులై జనించినా ॥ నీ ॥

చరణము

వేదోక్తంబౌ కర్మము-వెతకల్గు గతాగతమౌ-
నాదాత్మక త్యాగరాజ-నాథాప్రమేయ సదా ॥ నీ ॥

౧౭౬. జయమనోహరి—ఆది

పల్లవి

యజ్ఞాదులు సుఖమను వారికి సమ-మజ్ఞానులు గలరా ఓ మనసా ॥

అనుపల్లవి

సుజ్ఞాన దరిద్ర శరంకరులా-సురచిత్తులు జీవాత్మ హింస గల॥ య ॥

చ ర ణ ము

బహు జన్మంబుల వాసన యుతులై-అహి విష సమ విషయాకృష్టులై-
బహిరానములై త్యాగరాజు-భజియించే శ్రీరాముని దెలియక ॥ యు ॥

౧౭౭. మనోహరి—రూపక

ప ల్ల వి

పరితాపము కని యాడిన-పలుకుల మరచితివో నా ॥ ప ॥

అ ను ప ల్ల వి

సరిలేదని సీతతో-సరయు మధ్యంబున నా ॥ ప ॥

చ ర ణ ము

వరమగు బంగారు మేడలో-మెరయుచు పది పూటలపై-
కరుణించెద ననుచును కీ-కనులను త్యాగరాజు ॥ ప ॥

౧౭౮. సాళగభైరవి—ఆది

ప ల్ల వి

పదవి నీ సద్భక్తియు కల్గుట ॥ ప ॥

అ ను ప ల్ల వి

చదివి వేద శాస్త్రో పనిషత్తుల-సత్త తెలియలేనిది పదవా ॥ ప ॥

చ ర ణ ము లు

ధన దార సుతా గార సంపదులు-ధరణీశుల చెలిమొక పదవా॥ ప ॥
జప తపాది యణిమాది సిద్ధులచే-జగముల నేచుట యది పదవా॥ ప ॥
రాగ లోభ యుత యజ్ఞాదులచే-భోగము లబ్బుట యది పదవా ॥ ప ॥
త్యాగరాజనుతుడౌ శ్రీరాముని-తత్వము దెలియని దొక పదవా॥ ప ॥

౧౭౯. సాళగభైరవి—ఆది

ప ల్ల వి

ఏలావతార మెత్తుకొంటివి-ఏమి కారణము రాముడై ॥ ఏ ॥

అ ను ప ల్ల వి

ఆల మేపుటకా అయోధ్య-పాలన జేయుటకా ఓరాఘవ ॥ ఏ ॥

చ ర ణ ము

యోగులు జూచేటందుకా భవ-రోగుల బ్రోచేటందుకా శత-
రాగ రత్నమాలికలను రచించిన-త్యాగరాజుకు వర మొసగేటందుకా॥

౧౮౦. సాళగభైరవి—దేశాది

పల్లవి

సంగీత శాస్త్ర జ్ఞానము-సారూప్య సౌఖ్యదమే మనసా ॥ సం ॥

అనుపల్లవి

శృంగార రసాద్యఖిల సార పూరిత రామ కథానందాది యుత ॥

చరణము

ప్రేమ మీర సుగుణ వాత్సల్యము-శ్రీమద్రమా వర కటాక్షము-
నేమ నిష యశో ధనము కల్గునే-నేర్పు కల్గు త్యాగరాజు నేర్చిన॥ సం॥

౧౮౧. శుద్ధబంగాళ—ఆది

పల్లవి

రామభక్తి సామ్రాజ్య-మేమానవులక బ్బెనో మనసా ॥ రా ॥

అనుపల్లవి

ఆ మానవుల సందర్శన-మత్యంత బ్రహ్మానందమే ॥ రా ॥

చరణము

ఈలాగని వివరింప లేను-చాలా స్వానుభవ వేద్యమే-
లీలా సృష్టి జగత్రయ మనే-కోలాహల త్యాగరాజ నుతుడగు ॥ రా.॥

౧౮౨. శుద్ధబంగాళ—ఆది

పల్లవి

తొలి నే జేసిన పూజా ఫలము-దెలిసెరు నా పాలి దైవమా॥తొ॥

అనుపల్లవి

పలు విధముల నే దలచి కరగగా-పలుకక నీవటు నేనిటు కాగా ॥

చరణము

పరివారలెల్ల చౌక జేసి ఉ-దర పోషకులను పౌరుగున జేసి-
హరిదాస రహితపురమున వేసి-దరి జూప కుండగ త్యాగరాజార్చిత ॥

౧౮3. శుద్ధబంగాళ—రూపక

పల్లవి

తప్పక నే వచ్చునా-తనువునకు లంపట నీ కృప ॥ త ॥

అనుపల్లవి

మెప్పులకై కొప్పులు గల-మేటి జనుల జూచి భజన ॥ త ॥

చ ర ణ ము

రూకలకై పైకి మంచి-కోకలకై యాహారమునకు-
మాకలకై ధ్యానించితి-త్యాగరాజ నుతుని భజన ॥ త ॥

౧౮౪. శుద్ధధన్యాసి—దేశాది

ప ల్ల వి

ఎంత నేర్చిన ఎంత జూచిన-ఎంతవారలైన కాంత దాసులె ॥ ఎం ॥

అ ను ప ల్ల వి

సంతతంబు శ్రీకాంత స్వాంత సి-ద్ధాంతమైన మార్గచింత లేనివా॥ రెం॥

చ ర ణ ము

పరహింస పరభామాన్యధన-పరమాన వాపవాద-
పరజీవనాదుల కనృతమే-భాషించేరయ్య త్యాగరాజనుత ॥ ఎం ॥

౧౮౫. మయూరధ్వని—దేశాది

ప ల్ల వి

రాగ సుధారస పానము జేసి-రాజిల్లవే మనసా ॥ రా ॥

అ ను ప ల్ల వి

యాగ యోగ త్యాగ-భోగ ఫల మొసంగే ॥ రా ॥

చ ర ణ ము

సదాశివ మయమగు-నా దోంకార స్వర-
విదులు జీవన్ముక్తులని త్యాగరాజు దెలియు ॥ రా ॥

౧౮౬. జయనారాయణి—ఆది

ప ల్ల వి

మనవిని వినుమా-మరవ సమయమా ॥ మ ॥

అ ను ప ల్ల వి

కనుగొన కోరెదమ్మ-ల్పన మానితి-కనికరమున నిను బాడుచున్న నా॥

చ ర ణ ము

పరులకు హితమగు భావన గాని-చెరుచు మార్గములను చింతింప లేను-
పరమ దయాకర భక్త మనోహర-ధరాధిప కరార్చిత త్యాగరాజు॥ మ॥

౧౪౭. జయంతసేన—దేశాది

పల్లవి

వినతాసుత వాహన శ్రీరమణ-మనసారగ సేవించెద రామ ॥ వి ॥

అనుపల్లవి

నిను సారెకు జూడని బ్రతుకేల-మనుజుర నేచే జీవన మేలే ॥ వి ॥

చరణము

మత భేద మనే శగనార్భక సం-మత వాక్కులు బల్కుట సుఖమా-
క్షితిలో సత్సంగతి సౌఖ్యము పా-లిత త్యాగరాజా మరపూజిత ॥ వి ॥

౧౪౮. బృందావనసారంగ—దేశాది

పల్లవి

కమలాప్తకుల కలశవారిధి చంద్ర-కావవయ్యా నను కరుణా సముద్ర॥

అనుపల్లవి

కమలా కళత్ర కౌసల్య సుపుత్ర-కమనియ్య గాత్ర కామారి మిత్ర ॥

చరణము

మును దాసుల బ్రోచినదెల్ల చాల-విని నీ చరణాశ్రితుడైతినయ్యా-
కనికరంబున నాకభయమియ్యవయ్యా-వనజ లోచన శ్రీత్యాగరాజ వినుత॥

౧౪౯. పూర్ణషడ్జము—దేశాది

పల్లవి

శ్రీమానినీ మనోహర-చిర కాలమున మాట యొకటిరా-
వేమారు బల్క జాలరా ॥ శ్రీ ॥

అనుపల్లవి

శ్రీమంతులౌ నీ సోదరులు-చేయు రీతి పాద సేవ కోరితిని ॥ శ్రీ ॥

చరణము

ధర్మాద్యఖిల పురుషార్థములు-దాశార్హ నీ రూపమబ్బినా-
మర్మంబువేరె యున్నది-మన్నింపు మిక త్యాగరాజనుత ॥ శ్రీ ॥

౧౫౦. పూర్ణషడ్జము—రూపక

పల్లవి

లావణ్య రామ కను-లార జూడవే అతి ॥ లా ॥

అనుపల్లవి

శ్రీవనితా చిత్తకుముద-శీత కర శతాననవ్యజ । లా ॥

చ ర ణ ము

నీ మనసు నీ సొగసు-నీ దినుసు వేరె-
తామస మద దై-వమేల త్యాగరాజనుత ॥ లా ॥

౧౯౧. సిద్ధసేన—దేశాది

ప ల్ల వి

ఎవరైన లేరా పెద్దలు-ఇలలోన దీనుల బ్రోవ ॥ ఎ ॥

అ ను ప ల్ల వి

భవసాగరమున చరించే-బలు గాసి రామునితో దెలుప ॥ ఎ ॥

చ ర ణ ము

కలి మానవాధముల కార్యముల్-కామ మత్సరాదుల కృత్యముల్-
చల చిత్తము లేని దారిపుడు-చాల త్యాగరాజ నుతునితో దెలుప ॥

౧౯౨. దేవమనోహరి—దేశాది

ప ల్ల వి

కన్న తండ్రి నాపై-కరుణ మానకే-గాసి తాళనే ॥ క ॥

అ ను ప ల్ల వి

నిన్న సేయు పనులు నేడు గాక వే-రెన్న లేదనుచు వేమారులకు॥క॥

చ ర ణ ము

ఎదురి తానసే యింగితం బెరిగి-చెదర నీక పంచేంద్రియ మణంచి నీ-
వదర లేని ధైర్యశాలి గాదనే-మదన కోటి రూప త్యాగరాజనుత॥ క॥

౧౯3. దేవమనోహరి—చాపు

ప ల్ల వి

ఎవరికై యవతార మెత్తితివో-ఇపుడైన దెలుపవయ్య రామయ్య నీ॥

అ ను ప ల్ల వి

అవనికి రమ్మని పిలచిన మహరా-జెవడో వానికి మ్రొక్కెను రామ ॥

చ ర ణ ము

వేద వర్ణ నీయ్యమౌ నామముతో-
విధి రుద్రులకు మేల్మియగు రూపముతో
మోద సదనమగు పటు చరిత్రముతో-
మునిరాజ వేషియై త్యాగరాజనుత ॥ ఎ ॥

౧౯౮. దేవమనోహరి—రూపక

ప ల్ల వి

కుల బిరుదును బ్రోచుకొమ్ము రమ్ము ॥ కు ॥

అ ను ప ల్ల వి

ఇలగల భూదేవ సురా-దుల కాధారుడగు నీ ॥ కు ॥

చ ర ణ ము

నిగమాగమచర నీకు-నిత్య మంగళము కల్గు-
వగ సేయకురా మా-వందిత త్యాగరాజ ॥ కు ॥

౧౯౯. ముఖారి—ఆది

ప ల్ల వి

తలచి నంతనే నా-తనువై తే ఝల్లనీరా ॥ త ॥

అ ను ప ల్ల వి

జలజ వైరి ధీరాది విధీంద్రులు- చెలిమి పూజలందిన నిన్ను నే॥ త ॥

చ ర ణ ము లు

గోటికి గట్ట తగిన నీ లీలలు-మూటికెక్కువైన నీదు గుణములు-
కోటి మదన లావణ్యములైన-సాటి లేని నీ దివ్య రూపమును ॥ త ॥
నిద్రాలస్య రహిత శ్రీరామ-భద్రాశ్రిత సులభ సంసార-
క్షుద్రార్తిని దీర్చే శక్తిని విధి-రుద్రాదులను తమో చరితమును ॥ త ॥
పాద విజిత ముని తరుణీ శాప-మోద త్యాగరాజ వినుత ధరాప-
నాద బ్రహ్మానంద రూప-వేదసారమౌ నామధేయమును ॥ త ॥

౨౦౦. ముఖారి—దేశాది

ప ల్ల వి

సరసీరుహానన రామ-సమయము బ్రోవ చిద్ఘన ॥ స ॥

అ ను ప ల్ల వి

పరభామల నర్చించి యన్నమిడి-పగలు రేయు సరస మాడు వారి నోళ్ల॥

చ ర ణ ము

బ్రాహ్మణీకము పాయ నీచుల-బ్రతుకాయ నదిగాక యీ కలిలో-
బ్రహ్మమైన మాటల నేర్చుకొని-బరగేరయా త్యాగరాజనుత ॥ స ॥

౧౯౭. ముఖారి—రూపక

పల్లవి

ఎంతని నే వర్ణింతును శబరీ భాగ్య॥ ఎం ॥

అనుపల్లవి

దాంతులు వర కాంతలు జగ-మంత నిండి యుండగ॥ ఎం ॥

చరణము

కనులార సేవించి-కమ్మని ఫలముల నొసగి-
తనువు పులకరించ పా-ద యుగముల మ్రొక్కి--
ఇనకుల పతి సముఖంబున-పునరావృత్తి రహిత పద-
మున బొందిన త్యాగరా-జ నుతురాలి పుణ్యంబును ॥ ఎం ॥

౧౯౮. ముఖారి—ఆది

పల్లవి

క్షీణమై తిరుగా జన్మించే-సిద్ధి మానురా ఓమనసా ॥ క్షీ ॥

అనుపల్లవి

గీర్వాణ నాటకాలంకార వేద-పురాణ యజ్ఞ జప తపాదుల ఫలములు॥

చరణము

ఏది జేసిన జగన్నాథుడు శిరమున-హృదయమున వహించి-
పదిలమైన సత్పదము నొసంగే-బాట త్యాగరాజ నుతుని భజనరా॥ క్షీ॥

౧౯౯. ముఖారి—ఆది

పల్లవి

చింతిస్తున్నాడే యముడు ॥ చిం ॥

అనుపల్లవి

సంతతము సుజనులెల్ల-సద్భజన సేయుట జూచి ॥ చిం ॥

చరణములు

శూల పాశ ధృత భట-జాలముల జూచి మరి మీ-
కోలాహలము లుడిగె-కాల మాయెనే యనుచు ॥ చిం ॥
వారిధి శోషింప జేయు-క్రూర కుంభజుని రీతి-
ఘోర నరకాదు లణిచే-తారక నామమును దలచి ॥ చిం ॥
దారి తెలియలేక తిరిగే-వారలైన చాలునంటే-
సారమన్ని త్యాగరాజ-సంకీర్తనము బాడేరనుచు ॥ చిం ॥

౨౦౦. ముఖారి—ఆది

పల్లవి

మురిపెము కలిగె గదా రామ స-న్మునినుత కరివరద శ్రీరామ ॥

అనుపల్లవి

పరమపురుష జగదీశ వరమృదు-భాష సుగుణ మణికోశ నీకు॥ము॥

చరణములు

ఈడులేని మలయ మారుతముచే-గూడిన కావేరి తటమందు-
మేడల మిద్దలతో శృంగారము-మించు సదనములలో-
వేడుచు భూసురు లగ్నిహోత్రులై -వేదఘోషములచే నుతియింప-
జూడ శివుడు కోరు యోగ్యమైన-సుందరమగు పురము దొరికె ననుచు ॥
సకల సుగంధ రాజ సుమములు-సలలితమగు కోకిల నాదమ్ములు-
శుక ముఖ సనకాదులు నుతమైన-సుర తరువులు కలిగి-
నికటమందు వాణి కొలువ సురపతి-నీలమణి నిభ శరీర నేడు-
ప్రకటమైన నవరత్న ఖచిత హా-టక మంటప వాసము కలిగె ననుచు॥ము॥
ఈ మహిలో సొగసైన చోళ-సీమయందు వరమైన పంచనద పుర-
ధాముని చెంతను వసియించుటకై -నీమది నెంచగా-
కామజనక త్యాగరాజ సన్నుత-నామ పవన తనయ విధృత చరణ-
క్షేమముగా వర్ధిల్లు నట్టి పురమున నీకు ॥ ము ॥

౨౦౧. కానడ—రూపక

పల్లవి

శ్రీనారద నాద సర-సీరుహ భృంగ శుభాంగ ॥ శ్రీ ॥

అనుపల్లవి

దీనమాన రక్షక జగ-దీశ భేశ సంకాశ ॥ శ్రీ ॥

చరణము

వేద జనిత వర వీణా-వాదన తత్త్వ జ్ఞాన-
ఖేద హర త్రితాప రహిత-ఖేచర వినుత-
యాదవ కుల జాష్ట సదా-మోద హృదయ మునివర్య-
శ్రీద త్యాగరాజ వినుత-శ్రీకర మాం పాయ ॥ శ్రీ ॥

౨౦౨. ముఖారి—ఆది

పల్లవి

కారుబారు సేయువారు-కలరే నీవలె సాకేతనగరి ॥ కా ॥

అనుపల్లవి

ఊరివారు దేశజనులు మునివరులు-ఉప్పొంగుచును భావకులయ్యే ॥

చరణము

నెలకు మూడువాన లఖిల విద్యల-నేర్పు కలిగి దీర్ఘాయువు కలిగి-
చలము గర్వరహితులు గాలేద-సాకేత త్యాగరాజ వినుత రామ॥ కా ॥

౨౦౩. కానడ—దేశాది

పల్లవి

సుఖియెవరో రామ నామ-సుఖి యెవరో ॥ సు ॥

అనుపల్లవి

సుఖి యెవరో సుముఖి యెవరో-అఖిల సారమగు తారక నామ ॥

చరణము

సత్యము తప్పక సకల లోకులకు-భృత్యుడై ద్వైవ భేదము లేక-
నిత్యమైన సుస్వరము గానముతో-నిరంతరము త్యాగరాజనుత నామ ॥

౨౦౪. కన్నడగౌళ—దేశాది

పల్లవి

సొగసు జూడ తరమా నీ ॥ సొ ॥

అనుపల్లవి

నిగనిగమను సుకపోల-యుగముచే మెరయు మోము ॥ సొ ॥

చరణములు

అమరార్చిత పద యుగము-అభయ ప్రద కర యుగము-
కమనియ్య తను నిందిత-కామకామ రిపునుత నీ ॥ సొ ॥
వరబింబ సమాధరము-వకుళ సుమంబుల యురము-
కరధృత శర కోదండ-మరకతాంగ వరమైన ॥ సొ ॥
చిరు నవ్వులు ముంగురులు-మరి కన్నుల తేటో-
వర త్యాగరాజ-వందనియ్య యిటువంటి ॥ సొ ॥

౨౦౫. నాదవరాంగిణి—ఆది

పల్లవి

నృపాలవాల కలాధర శేఖర-కృతాభి వందన శ్రీరామ ॥ నృ ॥

అనుపల్లవి

నృపోత్తమ శరణాగత జనాఘ-నివారణాబ్జ హితాన్వయ శశాంక ॥

చరణము

అపవర్గ ఫల కామములను జూచి అడ్డమై-
అణిమాది సిద్ధుల మోస బుచ్చేరయా-
సుపవిత్ర రూప సదా కరుణజూడు-సురపాలక త్యాగరాజనుత ॥ నృ ॥

౨౦౬. స్వరభూషణి—రూపక

పల్లవి

వరదరాజ నిను కోరి-వచ్చితి మ్రొక్కేరా ॥ వ ॥

అనుపల్లవి

సురలు మునులు భూ-సురులు సుట్టిచుట్టి సేవించే ॥ వ ॥

చరణము

వరగిరి వైకు తనుట వర్ణింప తరముగాదట-
నిర్జరులను తారకలలో చంద్రునివలె-
మెరయుచునునట వర త్యా-గరాజనుత గరుడ సేవ జూచి ॥ వ ॥

౨౦౭. గౌరీమనోహరి—ఝంప

పల్లవి

గురులేక యెటువంటి-గుణికి తెలియగ బోదు ॥ గు ॥

అనుపల్లవి

కరుకైన హృద్రోగ-గహనమున గొట్ట స ॥ ద్గు ॥

చరణము

తనువు సుత ధన దార-దాయాది బాంధవులు-
జనియించి చెదరు జా-లిని కరుణతో-
మనసు నటక చేయు మా-దనుచు తత్వ బో-
ధన జేసి కాపాడ-త్యాగరా జాప్తుడను ॥ గు ॥

౧౦౮. కన్నడగౌళ—ఆది

పల్లవి

ఓరజూపు జూచేది న్యాయమా-ఓరఘూత్తమ నీవంటి వానికి॥ ఓ॥

అనుపల్లవి

నీరజాక్ష మును నీ దాసులకు-నీ కేటి వావులు దెల్పవే ॥ ఓ ॥

చరణము

మానమించుకైన నీకు తోచలేక బో-యిననైన మేమి పుణ్య రూపమా-
దీన రక్షకాశ్రిత మానవ సం-తాన గాన లోల త్యాగరాజనుత ॥ ఓ ॥

౧౦౯. వీరవసంత—ఆది

పల్లవి

ఏమని పొగడుదురా శ్రీరామ ని ॥ న్నే ॥

అనుపల్లవి

శ్రీమన్న భోమణి వంశ ల-లామ భువన వాసిమ రామ ని॥ న్నే ॥

చరణము

శివునికి తామస గుణమిచ్చి కమల-భవునికి రాజస గుణమొసగి శచీ-
ధవునికి గర్వ హృదయుని గా జేసిన-దాశరథే త్యాగరాజ వినుత ని ॥

౧౧౦. మారరంజని—ఆది

పల్లవి

మనసా శ్రీరాముని దయ లేక-మాయమైన వితమేమి ॥ మ ॥

అనుపల్లవి

ఘన దురితమ్ముల కోటగ-ట్టి నా కార్యముల చెరిచితివో ॥ మ ॥

చరణము

పర దారల పర ధనముల కాస-బడి చెడి తిరిగితివో లేక-
పర జీవాత్ముల హింసించితివో-వర త్యాగరాజ నుతుని మరచితివో ॥

౧౧౧. చారుకేశి—ఆది

పల్లవి

ఆడ మోడి గలదా రామయ్య మాట ॥ లా ॥

అనుపల్లవి

తోడునీడ నీవే యనుచును భక్తి-గూడిన పాదము బట్టిన నాతో మాట॥

చ ర ణ ము

చదువు లన్ని దెలిసి శంకరాంశోదయు డాశుగా సంభవుడు మ్రొక్క-
కదలుతమ్ముని బల్క జేసితివి గాకను-త్యాగరాజు యాడిన మాట॥ లా॥

౨౧౨. సరసాంగి—దేశాది

ప ల్ల వి

మేను జూచి మోస బోకవే మనసా ॥ మే ॥

అ ను ప ల్ల వి

హీనమైన మూత్ర రక్తముల కెల్ల నెంచు మాయ మైన చాన ॥

చ ర ణ ము

కనులనేటి అంప కోలచేత గుబ్బిన-చనులనేటి గిరుల నూచి-
పనులు చేతురట త్యాగరాజ నుతుని బాగ నీవు భజన జేసుకొమ్మి స్త్రీల॥

౨౧౩. కమలామనోహరి—ఆది

ప ల్ల వి

నీ ముద్దు మోము జూపవే ॥ నీ ॥

అ ను ప ల్ల వి

నామీద నెనరుంచి-నళిన దళ నయన ॥ నీ ॥

చ ర ణ ము లు

ఉరమున నిన్నుంచుకొనేగాని-ఉరగశయన నామనుల్లము రంజిల్ల ॥ నీ ॥
పులకరించని పూజ సేతుగాని-కలనైనమర చుక్కల రాయని బోలు॥నీ ॥
మరులు కొన్నాను మదన జనక-
ధర సుతారమణ శ్రీత్యాగరాజ నుతునికి ॥ నీ ॥

౨౧౪. సింహవాహిని—దేశాది

ప ల్ల వి

నెనరుంచరా నాపైని చాల-నీ దాసుడను గాద శ్రీరామ ॥ నె ॥

అ ను ప ల్ల వి

సనకాది యోగి బృంద వంద్య పాద-సాకేత వాస సద్భక్త పోష ॥

చ ర ణ ము

తల్లి తండ్రి గురు దైవము నీవని-తరుచుగాను నిన్ను నమ్మియున్న నే-
తల్లడిల్లు చుండ దరి జూపవేమి-త్యాగరాజ పరిపాల సుగుణ శీల ॥ నె ॥

౧౮౫. నళినకాంతి—దేశాది

పల్లవి

మనవ్యాలకించ రాదటె-మర్మ మెల్ల దెల్పెద నే మనసా ॥ మ ॥

అనుపల్లవి

ఘనుడైన రామ చంద్రుని-కరుణాంతరంగము దెల్పిన నా ॥ మ ॥

చరణము

కర్మకాండ మతాకృష్టులై భవ-గహన చారులై గాసి జెందగ-
కని మానవావతారుడై-కనిపించి నాడే నడత త్యాగరాజు ॥ మ ॥

౧౮౬. హరికాంభోజి—దేశాది

పల్లవి

ఎందుకు నిర్దయ-ఎవరున్నారురా ॥ ఎం ॥

అనుపల్లవి

ఇందు నిభానన-ఇనకుల చందన ॥ ఎం ॥

చరణములు

పరమ పావన పరమలాపఘ్న ॥ ఎం ॥
నే పరదేశి పాపనే గాసి ॥ ఎం ॥
ఉడత భక్తి కని ఉప్పొంగ లేదా ॥ ఎం ॥
శత్రుల మిత్రుల సమముగ జూచే నీ ॥ ఎం ॥
ధరలో నీవై త్యాగరాజు పై ॥ ఎం ॥

౧౮౭. హరికాంభోజి—ఆది

పల్లవి

ఎంత రాని తన కెంత బోని నీ-చింత విడువ జాల ॥ ఎం ॥

అనుపల్లవి

అంతకారి నీ చెంత చేరి హను-మంతుడై కొలువ లేదా ॥ ఎం ॥

చరణములు

శేషుడు శివునికి-భూషుడు లక్ష్మణ-వేషియై కొలువ లేదా ॥ ఎం ॥
శిష్టుడు మౌని వరిష్ఠుడు గొప్ప వ-సిష్ఠుడు హితు కాలేదా ॥ ఎం ॥
నరవ నీకై-సురగణములు వా-నరులై గొల్వగ లేదా ॥ ఎం ॥
ఆగమోక్తముగ నీ గుణములు శ్రీ-త్యాగరాజు బా-డగ లేదా ॥ ఎం ॥

౧౧౭. కాంభోజి—దేశాది

పల్లవి

మా జానకి చెట్ట బట్టగా-మహారాజ వైతివి ॥ మా ॥

అనుపల్లవి

రాజ రాజవర రాజీవాక్ష విను-రావణారి యని రాజిల్లు కీర్తియు ॥

చరణము

కానకేగి యాజ్ఞ మీరక మాయా-కార మునిచే శిక్ష చేతనే యుండి-
దానవుని వెంటనే చని యశోక-తరు మూలమున నుండి-
వాని మాటలకు కోపగించి కంట-వధియించగనే యుండి-
శ్రీనాయక యశము నీకే కల్గ-జేయ లేద త్యాగరాజ పరిపాల॥ మా ॥

౧౧౮. కాంభోజి—ఆది

పల్లవి

రంగశాయి పిలచితే-ఓ యనుచు రారాదా ॥ ఓ ॥

అనుపల్లవి

సారంగధరుడు జూచి కైలా-సాధిపుడు గాలేదా ॥ ఓ ॥

చరణము

భూలోక వైకుంఠ మిదియని-నీలోన నీవే యుప్పొంగి-
శ్రీలోలుడై యుంటే మా-చింతదీరే దెన్నటికో-
మేలోర్వ లేని జనులలో నే-మిగుల నోగిలి దివ్య రూపమున ము-
త్యాల సరుల యురమున గన వచ్చితి-త్యాగరాజ హృద్భూషణ॥ ఓ ॥

౧౧౯. కాంభోజి—ఆది

పల్లవి

ఎవరి మాట విన్నావో రావో-యిందు లేవో భళి భళి ॥ ఎ ॥

అనుపల్లవి

అవనిలో నాగ్నేయ పౌరుషేయ-మంది చోద్య మెరుగ లేనయ్య॥ఎ॥

చరణము

భక్త పరాధీనుడనుచు-పరమ భాగవతుల-
వ్యక్త రూపుడై పలికిన ముచ్చట-యుక్తమనుచు యుంటి-
శక్తి గల మహాదేవుడు నీవని-సంతోషమున నుంటి-
సక్త చిత్తుడగు త్యాగరాజనుత-సత్యసంధు డనుకొంటి నిలలో ఎ ॥

౨౭. కాంభోజి—ఆది

పల్లవి

శ్రీరఘువరాప్రమేయ మామవ ॥ శ్రీ ॥

అనుపల్లవి

శ్రీరఘుకుల జలనిధి సోమ-శ్రీరామ పాలయ ॥ శ్రీ ॥

చరణములు

సారస హిత కులాబ్జ భృంగ-సంగీత లోల ॥ శ్రీ ॥
విరోచన కులేశ్వర స్వర లయాది-మూర్ఛనోల్లసిత నారద వినుత ॥ శ్రీ ॥
శ్రీభాస్కర కులాద్రి దీప-శ్రీభాగవత నతచరణ-
సీతా భాగధేయ త్యాగరాజ-నుతానిలసుతాప సుగుణాభరణ ॥ శ్రీ ॥

౨౮. కేదారగౌళ—చాపు

పల్లవి

కరుణా జలధే దాశరథే-కమనియ్య సుగుణ నిధే ॥ క ॥

అనుపల్లవి

తరుణాంబుజ నిభ చరణా-సురమదహరణాశ్రితజన-శరణాద్భుతఘన ॥

చరణములు

మనవిని వినక యోచన జేసితే-వినవయ్య శ్రీరామ ఓపరమపా-
వన తారక నామ సుగుణధామ-జనకతనయావన చతుర్ముఖ-
జనక జనక వచన సుపరిపా-లనము జేసిన-
వనజలోచన సనకనుత మా-ధనము నీవే ॥ క ॥
సురముని వరనుత-సగసముతో నన్ను-కరుణించితే నీదు తండ్రి సొమ్ము-
వెరవక బోనేరదు ఎందుకు-వాదు హరిగణాధిపపరి-
చరాగమచర పరాత్పర తరముగా దిక-
చరణ భక్తి వితరణముగ నీ-తరణమిది శ్రీఖరకరాధిప ॥ క ॥
ధన మదమున నుండు-మనుజుల నేను యాచన సేయగ-
లేను రా త్యాగరాజ-వినుత ఘృణాసాగర సమీర-
తనయ సేవిత వనదసన్నిభ-ధనదనుజ సజ్జనమనోహర-
మనసు చాలా వినదురా యీ-తనువు నిదని వినుతి జేసెద ॥ క ॥

౧౩౦. కేదారగౌళ—రూపక

పల్లవి

వేణుగాన లోలుని కన-నెయి కన్నులు కావలెనె ॥ వే ॥

అనుపల్లవి

అలి-వేణులెల్ల దృష్టి చుట్టి-వేయుచు మ్రొక్కు-చు రాగా ॥ వే ॥

చరణము

వికసిత పంకజ వదనలు-వివిధ గతుల నాడగా-
నొకరి కొకరు కరమున నిడి-యోరకనుల జూడగా-
శుకరవములు గల తరుణులు-సొగసుగాను బాడగా-
సకల సురులు త్యాగరాజ-సఖుని వేడగ వచ్చి ॥ వే ॥

౧౩౧. కేదారగౌళ—ఆది

పల్లవి

సిగ్గుమాలి నావలె ధర-నెవరు తిరుగ జాలరయ్య ॥ సి ॥

అనుపల్లవి

ముగ్గురిలో మేలైన రామ సారస-ముఖాబ్జ దినరమణ నిన్ను నమ్మి ॥

చరణములు

ముందర దయతో బల్కిన దింకా-ముందు రాకబోయె-
దంధనాలతో దినములు గడపను-దారి తెలిసిపోయె-
అందరి చేతను నా బ్రతుకు నిపుడు-నిందల కెడమాయె-
మందరధర నా జీవుడు జీవన-మిందు జేయనాయె నని దెలిసి ॥ సి ॥
ఎల్లవారివలె భవ సాగరమున-నీద మనసురాదు-
ఉల్లమునను కని నీవే నేనై-యుండ తెలియలేదు-
ఒల్లని పనులకు బోయ్యేటి వెసన-మోర్వ తరముగాదు-
తల్లడిల్లుచున్నది నా మనసు-తాళను యికమీద యని తెలిసి ॥ సి ॥
నిన్నాడను నామన సెపుడైన-నిజముగ రాలేదు-
వెన్నవంటి నీ చిత్తానికి నా-వెతలు తెలియ లేదు-
పన్నగశయన నీ దయకును నే-పాత్రుడు గాలేదు-
కన్నతండ్రి త్యాగరాజు నింక-కరుణజూడ లేవు యని తెలిసి ॥ సి ॥

౨౩౨. కేదారగౌళ—ఆది

పల్లవి

తులసీ బిల్వ మల్లికాది-జలజా సుమ పూజల గైకొనవె ॥ తు ॥

అనుపల్లవి

జలజాసన సనకాది కరార్చిత-
జలదాభ సునాభ విభాకర హృ-జ్జలేశ హరిణాంక సుగంధ॥ తు ॥

చరణము

ఉరమున ముఖమున-శిరమున నేత్రమున-
కరమున భుజమున-చరణ యుగంబున-
కరుణాతో నెనరుతో-పరమానందముతో-
నిరతమ్మున శ్రీత్యాగరాజ-నిరుపాధికుడై యర్చించు ॥ తు ॥

౨౩౩. సురటి—రూపక

పల్లవి

భజన పరుల కేల దండ-పాణి భయము మనసా రామ ॥ భ ॥

అనుపల్లవి

అజ రుద్ర సురేశులకా-యాస్థాన మొసంగు రామ ॥ భ ॥

చరణము

అండకోట్లు నిండిన కో-దండపాణి ముఖమున హృ-
త్పుండరీకమును జూచి-పూజ సల్పుచు-
నిండు ప్రేమతో కరంగు-నిష్కాములకు వర వే-
దండపాలు దాసుడైన-త్యాగరాజు జేయు రామ ॥ భ ॥

౨౩౪. సురటి—దేశాది

పల్లవి

వేరెవ్వరే గతి-వేమారులకు సీతాపతి ॥ వే ॥

అనుపల్లవి

ఈరేడు లోకముల కా-ధారుడగు నిన్ను వినా ॥ వే ॥

చరణము

బృందారకాది ముని-బృంద శుక సనక స-నందన శ్రీనారదార-
విందోద్భవ శ్రీభవ పు-రందరులకు త్యాగరా-జునికి నిన్ను వినా॥ వే ॥

౨౩౫. యదుకులకాంభోజి—ఆది

పల్లవి

ఎంతనుచు సైరింతును-సీతాకాంత దయరాదు ॥ ఎం ॥

అనుపల్లవి

మునిచింతనియ్య శ్రీరామచంద్ర-నా చెంతరా నింక మనసు రాదా॥ ఎం ॥

చరణములు

సమరహితాసమాన నేదాసుడ-
సమానపాలన నా మొరలు వేసమాయెన సుజనావన శుభక-
రమా ప్తపరివార మామరవినుత-రమారమణ యితరమా నీకు నే ॥
భరాజముఖ వృషభరాజపను తై-
భరాజవరద సదా భక్తసులభ రాజన్య శు-
భదా సతత మానిరాజనుత యవని-
రాజపరిచర నిరాకరించ కని రామయా నే ॥ నెం ॥
విరాజవాహన విరాజమాన క-
విరాజరక్షక నాతపములన్ని విరాజసము లేన జ్ఞానమొ-
సగ రాజజనక నగరాజధర-త్యాగరాజనుత నాగరాజ శయన ॥ ఎం ॥

౨౩౬. సురటి—రూపక

పల్లవి

రామ దైవమా రాగ-రాగ లోభమా ॥ రా ॥

అనుపల్లవి

మోము జూపుమా జగ-న్మోహన కరమా ॥ రా ॥

చరణములు

దొంగజాడ లేల ఇల్లు బంగారాయెనా-
రంగడావిభీషణునికి పంగనామమిడిసరీతి ॥ రా ॥
వెన్న తాభుజించి గోపి కన్య ముఖమున-
తిన్నగ నలందినటు దీనరక్షక సీతా ॥ రా ॥
నేర్పుజూపుమా యంగలార్పు బాపుమా-
ఓర్పుగల్గు త్యాగరాజు ఒకపారి శరణంటే ॥ రా ॥

౨౩౭. సురటి—దేశాది

పల్లవి

రామచంద్ర నీ దయ-రామ యేల రాదయ ॥ రా ॥

అనుపల్లవి

కామ కోటి సుందరా-కరధృత మందరా-
ప్రేమ మీర ముందు రా-బల్కరాకయుందురా ॥ రా ॥

చరణములు

కాననంపు తాపమో-కైకమీది కోపమో-
నేనుజేయు పాపమో-నీకుశక్తి లోపమో ॥ రా ॥
ఆడదన్న రోసమో-ఆలనాట్యపాసమో-
మేడలేనివాక్యమో-మేముసేయుదోసమో ॥ రా ॥
కల్లనైన సేయమా-కంటెనీకు హేయమా-
కల్లడిల్ల న్యాయమా-త్యాగరాజ గేయమా ॥ రా ॥

౨౩౮. యదుకులకాంభోజి—దేశాది

పల్లవి

నీ దయ చే రామ-నిత్యానందుడైతి ॥ నీ ॥

అనుపల్లవి

నాద బ్రహ్మానంద రసాకృతి గల ॥ నీ ॥

చరణము

వర మృదుభాష సు-స్వరమయ భూష-
వర త్యాగరాజ-వాక్చేలావృత ॥ నీ ॥

౨౩౯. యదుకులకాంభోజి—దేశాది

పల్లవి

ఏతావున నేర్చితివో రామ-యెందు కింత గాసి ॥ ఏ ॥

అనుపల్లవి

సీతా లక్ష్మణ భరత రిపుఘ్న-వాతాత్మజులతో నాడే నాటక॥ మే॥

చరణము

ఆలు వజ్రాలు సొమ్ము లడిగినో-అనుజులు తల్లి తండ్రు లన్న మడిగిరో-
శీలులైన వరభక్తులు బిలచిరో-చిర కాలము త్యాగరాజ సన్నుత॥ ఏ॥

౨౮౦. సురటి—దేశాది

పల్లవి

గీతార్థము సంగీతానందము-నీతావున జూడరా ఓమనసా ॥ గీ ॥

అనుపల్లవి

సీతాపతి చరణాబ్జము నిడుకొన్న-వాతాత్మజునికి బాగ దెలుసురా ॥

చరణము

హరిహర భాస్కర కాలాది-కర్మములను మతముల-మర్మముల నెరింగిన-
హరి వర రూపుడు-హరహయ వినుతుడు-
వర త్యాగరాజ-వరదుడు సుఖిరా ॥ గీ ॥

౨౮౧. యదుకులకాంభోజి—ఆది

పల్లవి

అది కాదు భజన మనసా ॥ అ ॥

అనుపల్లవి

ఎదలో నొంచే దొకటి ప-య్యెద కల్గిన చో యొకటి ॥ అ ॥

చరణము

గొప్ప తనముకై యాస-కుచ్ఛిత విషయ పిపాస-
మెప్పులకై బహు వేస మిడి-ఉప్ప తిల్లెదరు త్యాగరాజ వినుత ॥ అ ॥

౨౮౨. బలహంస—ఆది

పల్లవి

దండము బెట్టేనురా కో-దండపాణి జూడరా ॥ దం ॥

అనుపల్లవి

అండజ సువాహ మార్తాండ చంద్ర లోచన-
కుండలి శయన బ్రహ్మాండ నాయక నీకు ॥ దం ॥

చరణము

పేరుకా ప్రతిష్ఠకా-ఊరికా నిన్ను నమ్మితి-
ఊరివారు వీధివారు ఒక్క జాతివారు కారు-
తారని చేబట్టి బ్రోవవే-త్యాగరాజార్చిత నీకు ॥ దం ॥

౨౮౩. బలహంస—ఆది

పల్లవి

నిన్ను బాసి యెట్లు యుందురో-నిర్మలాత్ముకౌ జనులు ॥ ని ॥

అనుపల్లవి

అనఘ సుపుణ్యా అమర వరేణ్యా-సనక శరణ్యా సత్కారుణ్యా ॥ ని ॥

చరణము

కనులకు చలువ చెవుల కమృతము-వీను రసనకు రుచి మనసుకు సుఖము-
తనువుకు యానందమును కల్గ జేసే-త్యాగరాజ హృద్ధామ పూర్ణకామ ॥

౨౮౪. బలహంస—ఆది

పల్లవి

తల్లి తండ్రులు గల పేరుగాని-ఇల నీ సరి దైవము లెవరే రామ ॥ త ॥

అనుపల్లవి

ఇలు కలశ సముద్రము గాకను నీ-కిల్లాలు విదేహ తనయా భళి ॥ త ॥

చరణము

గిరిశాది విధీంద్రార్క- శశాంకా-మర కోటులు వానరులై కొలువ-
దర చక్ర ఫణీంద్రులు సోదరులై-తగి వేడగ త్యాగరాజనుత ॥ త ॥

౨౮౫. బలహంస—ఆది

పల్లవి

ఇక కావలసిన దేమి మనసా-సుఖమున నుండవదేమి ॥ ఇ ॥

అనుపల్లవి

అఖిలాండ కోటి నాధుడు తా-నంతరంగమున నెలకొని యుండగ ॥ ఇ ॥

చరణములు

ముందరి జన్మములను జేసిన యఘ-బృంద విపినముల కా-
నంద కందుడైన సీతాపతి-నందకాయుడై యుండగ నీ ॥ ౧ ॥
కామాది లోభ మోహ మద-స్తోమ తమములకును-
సోమ సూర్య నేత్రుడైన శ్రీ-రామచంద్రుడే నీయందుండగ ॥ ౨ ॥
క్షేమాది శుభములకు త్యాగరాజు-కామితార్థములకు-
నేమముతో నిచ్చే దయానిధి-రామభద్రుడే నీయందుండగ ॥ ౩ ॥

౨౮౬. బలహంస—ఆది

పల్లవి

విరాజ తురగ రాజ రాజేశ్వరా-నిరామయుని జేయవే ॥ వి ॥

అనుపల్లవి

జరాది రోగ యుత తనువుచే-నరాధములు యేమి సాధించిరి॥ వి ॥

చరణము

నిరంతరము సకల విషయ దుఃఖ-పరంపరలచే చివకగ మదిలో-
దురంత కామ మదము బాధించగ-దుర్మతుడే త్యాగరాజ సన్నుత॥వి॥

౨౮౭. కుంతలవరాళి—దేశాది

పల్లవి

చెంతనె సదా ఉంచుకోవయ్యా ॥ చెం ॥

అనుపల్లవి

మంతు కెక్కు శ్రీ-మంతుడౌ హను-మంతురీతిగా శ్రీకాంత ॥ చెం ॥

చరణము

తలచిన పనులను నే తెలిసి-తలతో నడిచి సంతసిల్లుదురా-
పలుమారు బల్క పనిలేదు రామ-భరతుని వలె త్యాగరాజనుత॥ చెం ॥

౨౮౮. కుంతలవరాళి—దేశాది

పల్లవి

కలినరులకు మహిమలు-దెలిపేమి ఫలమన లేదా ॥ క ॥

అనుపల్లవి

ఇలను వెలయు వర వృషరాజులకటు-కులరుచి దెలియు చందముగాని॥

చరణము

దార సుతులకై ధనమునకై పూర-పేరులకై బహు పెద్ద తనముకై-
సారెకు భక్త వేసము గొనువారికి-తారక నామ శ్రీత్యాగరాజార్చిత॥క॥

౨౮౯. కుంతలవరాళి—ఆది

పల్లవి

శరశర సమరైక శూర-శరధి మగ విదార ॥ శ ॥

అనుపల్లవి

సురరిపు మూల బలమను తూల-గిరులకు నలసమహా శ్రీరామ॥ శ ॥

చ ర ణ ము

తొలి చేసిన పాప వన కుఠారమా-కలనైన శాయగ లేని-
బలువిలును విరిచి వెలసిన శ్రీరఘు-కులవర బ్రోవుము త్యాగరాజనుత॥శ॥

౨౫౦. కమాసు—దేశాది

ప ల్ల వి

సీతాపతి నా మనసున-సిద్ధాంతమని యున్నానురా ॥ సీ ॥

అ ను ప ల్ల వి

వాతాత్మజాదుల చెంతనే-వర్ణించిన నీ పల్కు-లెల్ల ॥ సీ ॥

చ ర ణ ము

ప్రేమ జూచి నాపై పెద్దమనసు జేసి-నీ మహిమలెల్ల నిండారు జూచి-
ఈమహిని భయమేటి కన్న మాట-రామచంద్ర త్యాగరాజ వినుత॥ సీ ॥

౨౫౧. కమాసు—రూపక

ప ల్ల వి

సుజన జీవన రామ-సుగుణ భూషణ రామ ॥ సు ॥

అ ను ప ల్ల వి

భుజగ భూషణార్చిత-బుధ జనావనా-
త్మజ వందిత శ్రితచందన-దశతురంగ మా మవ ॥ సు ॥

చ ర ణ ము

చారునేత్ర శ్రీకళత్ర శ్రీరమ్య గాత్ర-
తారక నామ సుచరిత్ర దశరథ పుత్ర-
తారకాధిపావన ధర్మపాలకా-
తారయ రఘువర నిర్మల త్యాగరాజ సన్నుత ॥ సు ॥

౨౫౨. చెంచుకాంభోజి—దేశాది

ప ల్ల వి

వర రాగ లయజ్ఞులు దామనుచు-వదరేరయా ॥ వ ॥

అ ను ప ల్ల వి

స్వర జాతి మూర్ఛన భేదముల్-స్వాంతమందు తెలియక యుండినా॥

చ ర ణ ము

దేహోద్భవంబగు నాదముల్-దివ్యమౌ ప్రణవాకార మనే
దాహంబెరుగని మానవుల్-త్యాగరాజనుత యేచేరు రామ॥ ॥

౨౯౩. నారాయణగౌళ—చాపు

పల్లవి

ఇన్నాళ్లు దయరాకున్న వయనమేమి-ఇపుడైన దెలుపవయ్య॥ ఇ ॥

అనుపల్లవి

చిన్న నాట నుండి నిన్నే గాని నే-నన్యుల నమ్మితినా ఓ రామ ॥ ఇ ॥

చరణములు

అలనాడు తరణి సుతార్తిని దీర్పను-వెలసి నిల్వగ లేదా-అదియుగాక-
బలము జూప లేదా వాని నేర-ములకు తాళుకొని చెలిమి జేసి పాద-
ముల భక్తియ్యగ లేదా నాయందు నీ ॥ కి ॥

ధన గజాశ్వములు-తనకు కలుగ జేయుమని నే-నిన్నడిగినానా ఇంక నే-
కనక మిమ్మనినానా శ్రీరామ నా-మనసున నిను కుల-
ధనముగ సంరక్షణము జేసితి గాని మరచితినా ॥ ఇ ॥

తల్లి తండ్రి అన్న తమ్ములు నీవని-యుల్లము రంజిల్ల పెద్దలతోను-
కల్లలాడక మొల్ల సుమములని-చల్లని పదముల కొల్లలాడుచు వెద-
చల్లితిగాని త్యాగరాజునిపై నీ ॥ కి ॥

౨౯౪. నారాయణగౌళ—ఆది

పల్లవి

కదలేవాడు గాడే రాముడు-కథలెన్నో గలవాడే ॥ క ॥

అనుపల్లవి

మొదలే తానైనాడే తుద-మొదలే లేనివాడైనాడే ॥ క ॥

చరణము

కల్పన లెన్నడు లేదు సం-కల్పములే గలవాడు శేష-
తల్ప శయనుడే వాడు శ్రీ-త్యాగరాజనుతుడైనాడు ॥ క ॥

౨౯౫. నారాయణగౌళ—ఆది

పల్లవి

ఇంకా దయరాకుంటే-ఎంతని సైరింతునురా ॥ ఇం ॥

అనుపల్లవి

ఆశించిననన్నేల-అడుగడుగుకు రావేలా-
వాసిగసీతాలోలవర దేశిక పరిపాల ॥ ఇం ॥

చ ర ణ ము లు.

ఎంతని తాళు కొందురా-యికనైనను రాకుందురా-
ఇంతటికిని బాగందురా-యెవరి వేడు కొందురా ॥ ఇం ॥

నిర్జరవరు లిక లేరా-నీ సరి వారయ్యేరా-
దుర్జన జలద సమీర-దార నీవని యున్నానురా ॥ ఇం ॥

నయన నిందిత సరోజ-నగధర శ్రీరఘురాజ-
భయహర భక్తసమాజ-పాలిత త్యాగరాజ ॥ ఇం

౨౧౬. నీలాంబరి—దేశాది

ప ల్ల వి

మాటాడవేమి నాతో-మాధుర్య పూర్ణాధర ॥ మా ॥

అ ను ప ల్ల వి

సాటి దొరకని రామ-స్వామి మది రంజిల్ల ॥ మా ॥

చ ర ణ ము

ఎదురెదురే జూచి యెందు గానక నా-హృదయాని కెంతో హితవు లేక-
సదయుడని నేనుండగ సముఖము దొరికితే నీ-
రదవర్ణ శ్రీత్యాగరాజార్చిత-ముద్దుగ ॥ మా ॥

౨౧౭. నీలాంబరి—త్రిపుట

ప ల్ల వి

నీకే దయరాక నే జేయు పనులెల్ల-నెరవేరునా రామ ॥ నీ ॥

అ ను ప ల్ల వి

ఏకోపించక నేను నీవను జ్ఞానికేలాగు-సుఖమిచ్చునే ఓ రాఘవ॥నీ ॥

చ ర ణ ము లు

మనసు నిల్పని వారు-మాయా జాలము జేసి-మరి ముక్తి [illegible]-
కను పొజ్ఞకు రాని-కాంతను బలిమిని-కరమిడ వశమౌనే ఓరాఘవ॥ నీ ॥

వాడిక లేని-విద్యల చేత సభలో నే-వాదించగ బోనౌనే-
చాడి విన్నమాట-మదిని నిల్ప లేని-సరసుని వితమౌనే ఓరాఘవ॥ నీ ॥

మెప్పులకై బహు ధర్మము జేసితే-మిగుల బ్రోవ తగునే-
తప్పు మాటలు గాదు తారక నామ శ్రీ-త్యాగరాజునిపైని ఓరాఘవ ॥

౨౫౮. మాళవి—దేశాది

పల్లవి

నెనరుంచినాను అన్నిటికి-నిదానుడని నేను నీదుపై ॥ నె ॥

అనుపల్లవి

ఘనాఘ జీమూత శుక-వనధి గంభీర నీ పాదములపై॥ నె ॥

చరణము

కలిలో మాటల నేర్చుకొని-కాంతలను తనయుల బ్రోచుటకై-
శిలాత్ముడై బల్క నేరనుర-శ్రీత్యాగరాజాప్త నీయెడ ॥ నె ॥

౨౫౯. ఈశమనోహరి—ఆది

పల్లవి

మనసా శ్రీరామచంద్రుని-మరవకే యేమరకే ఓ ॥ మ ॥

అనుపల్లవి

మును పుట్టను బుట్టిన మాని కృత-మున నారాధ్యాయముల జూమకో॥

చరణము

సృష్టి పుష్టి నష్టి సేయు పనులు ని-కృష్ట మనుచును త్రిమూర్తుల కొసగి-
తుష్టులై బరగే సద్భక్తమనో-భీష్టము లిచ్చే త్యాగరాజ నుతుని ॥ మ ॥

౨౬౦. ఈశమనోహరి—దేశాది

పల్లవి

శ్రీజానకీ మనోహర-శ్రీరాఘవ హరే ॥ శ్రీ ॥

అనుపల్లవి

నా జాలిని నీవే దెలిసి-నమ్రమానను డాటకేమి కారణము ॥ శ్రీ ॥

చరణము

నే సేయు దుష్కర్మ దేవత-నీ సన్నిధిలో నిల్వ సాగనో-
నీ సేవ నిల్వక సేలరా వీరజాక్ష త్యాగరాజ సన్నుత ॥ శ్రీ ॥

౨౬౧. సరస్వతీమనోహరి—దేశాది

పల్లవి

ఎంత వేడుకొందు రాఘవ-పంతమేలరా ఓరాఘవ ॥ ఎం ॥

అనుపల్లవి

చింత దీర్చుట కెంత మోడిరా-అంతరాత్మ నా చెంతరాను నే॥ ఎం ॥

చ ర ణ ము

చిత్తమందు నిను జూచు సౌఖ్యమే-ఉత్తమంబనుచు నుప్పొంగుచును-
సత్త మాత్రమా చాల నమ్మితిని-సార్వభౌమ శ్రీత్యాగరాజనుత॥ ఎం॥

౧౬౨. ఛాయాతరంగిణి—రూపక

ప ల్ల వి

ఇతర దైవముల వల్ల-ఇలను సౌఖ్యమా రామ ॥ ఇ ॥

అ ను ప ల్ల వి

మత భేదము లేక సదా-మదిని మరులు కొన్న తన ॥ కి ॥

చ ర ణ ము

మనసు దెలిసి బ్రోచినాను-మరచినాను నీవే రామ-
తనవాడని తరుణమిదే-త్యాగరాజ సన్నుత ॥ ఇ ॥

౧౬౩. ఛాయాతరంగిణి—ఆది

ప ల్ల వి

కృప జూచుటకు వేళరా రామ ॥ కృ ॥

అ ను ప ల్ల వి

అపరాధముల నోర్వ వశమా-యన బోకవే సరివారలలో॥ కృ ॥

చ ర ణ ము

పరమార్థమా మార్గ మెరుగరు-ప్రభువులెల్ల నీచ సేవకులురా-
పరలోక భయ మొంత గానరు-వర త్యాగరాజ హృత్సదనా ॥ కృ ॥

౧౬౪. బంగాళ—దేశాది

ప ల్ల వి

మునుపే తెలియక బోయెనా-మునినుత దయ లేదాయెనా॥ ము ॥

అ ను ప ల్ల వి

అను విసుమంత లేదనుచును న-న్నలయించి వేడుక జూచుటకు॥ము॥

చ ర ణ ము

ఆనాటి మంచి నడతను జూచి నీ-వత్యంత కృప సేయ లేదా-
ఈనాడు నా బుద్ధిహీనని నీ-కినకుల తిలక శ్రీత్యాగరాజనుత ॥ ము ॥

౨౬౫. బంగాళ—దేశాది

ప ల్ల వి

సాక్షి లేదనుచు సాధింపకే-సత్యసంధ సద్భక్త పాలక ॥ సా ॥

అ ను ప ల్ల వి

వీక్ష కాదు లెల్ల నవ్వరా జగ-త్సాక్షి వంశ నీరధి పూర్ణ చంద్ర ॥

చ ర ణ ము

సక్తి నీయొక నిందారు లేదా పరా-శక్తి క్రోవ లేవా విషయములను వి-
రక్తి కల్గు శ్రీత్యాగరాజు నిజ-భక్తి నీ వెరుగ లేవా మానవుల॥ సా ॥

౨౬౬. రవిచంద్రిక—దేశాది

ప ల్ల వి

మాకేలరా విచారము-మరుగన్న శ్రీరామచంద్ర ॥ మా ॥

అ ను ప ల్ల వి

సాకేత రాజ కుమారా-సద్భక్త మందారా శ్రీకర ॥ మా ॥

చ ర ణ ము

జత గూర్చి నాటక సూత్రమును-జగమెల్ల మెచ్చగ కరము నిడి-
గతి తప్పకాడించేవుసుమీ-నత త్యాగరాజ గిరీశ వినుత ॥ మా ॥

౨౬౭. రవిచంద్రిక—ఆది

ప ల్ల వి

నిరవధి సుఖద నిర్మల రూప-నిర్జిత ముని శాప ॥ ని ॥

అ ను ప ల్ల వి

శరధిబంధన నతసంక్రందన-
శంకరాది గియ్యమాన సాధుమానస సుసదన ॥ ని ॥

చ ర ణ ము

మామవ మరకత మణినిభ దేహ-శ్రీమణి లోల శ్రిత జన పాల-
భీమపరాక్రమ భీమకరార్చిత-
తామసరాజస మానవదూర త్యాగరాజవినుతచరణ ॥ ని ॥

౨౬౮. రాగపంజర—దేశాది

పల్లవి

సార్వభౌమ సాకేత రామ మన-సార బల్కరాద దేవతా ॥ సా ॥

అనుపల్లవి

పార్వతీ రమణార్చిత పాద రమా-పతివంద్య పరాత్పర దనబాధో ॥

చరణము

ముద్దు ముద్దుగా మాటలాడినది-మున్నుగాక సదా వెతజెందుచును-
కద్దు కద్దనుచు చిరకాలమున-కరగు చుండవలెనా త్యాగరాజనుత॥సా॥

౨౬౯. రాగపంజర—చాపు

పల్లవి

వరదా నవనీతాశా పాహి-వరదానవ మదనాశా యేహి ॥ వ ॥

అనుపల్లవి

శరదాభకర విధృతశరాశర-శరదాశుగ సుమశరదాశరహిత॥ వ ॥

చరణము

ద్విరదాద్భుతగమన పురదహననుత-స్ఫురదాభరణా జరదానపరా-
గరదాశన తురగరథా ద్యుతిజిత-వరదాసజనాగ్రేసర త్యాగరాజ॥ వ ॥

౨౭౦. నారాయణి—ఆది

పల్లవి

రామ నీవేగాని నన్ను-రక్షించేవా రెవ్వరే శ్రీ ॥ రా ॥

అనుపల్లవి

సోమ సూర్యలోచన-సుందర వదన శ్రీ ॥ రా ॥

చరణములు

తాతవచనపాల పురుహూతాద్యమరపారి-
జాత సౌమిత్రితో సీతారమణితో వెలసిన ॥ రా ॥
ధరాధరాభశరీరా భావజ సుకు-
మారా సాకేత పుర విహారా నన్నేలుకోరా ॥ రా ॥
నాగశయన ముని యాగపాలన భక్త-
భాగధేయ పావన త్యాగరాజసన్నుత ॥ రా ॥

౨౭౧. నాటకురంజి—ఆది

పల్లవి

మనసు విషయ నట విటుల కొసంగితే-
మా రాముని కృప కల్గునో మనసా ॥ మ ॥

అనుపల్లవి

తన తలుపు పోకరింటికి తీసి పెట్టి-తా కుక్కలు తోలు రీతి గాదో ॥

చరణము

తపుటికి రంకాడ బోయి కూటి-తపిలె కోతి గొంపోయినటు గాదో-
చెపుటికి ఉపదేశించినటు గాదో-శ్రీత్యాగరాజ నుతుని దలచక ॥ మ ॥

౨౭౨. సామ—చాపు

పల్లవి

ఎటులైన భక్తి వచ్చుటకే-యత్నము సేయవే ॥ ఎ ॥

అనుపల్లవి

మటుమాయ భవమును మనదని యెంచక-
వటపత్రశయనుని పాదయుగములందు ॥ ఎ ॥

చరణములు

విద్యా గర్వము లేల నీ వ-విద్యా వశము కానేల-
ఖద్యోతాన్వయ తిలకుని పురమేలే-బుధ్యాశున లోచదేలే ఓమనసా ॥
రామ నామము సేయ సిగ్గా కారా-దేమి బల్కవు పుంటి బుగ్గ-
భామలు గరదాటక యుండే జగ్గ-పామర మేను నమ్మక నీరు బుగ్గ ॥
భోగ భాగ్యములందు నిజ-భాగవతులుకొ నీ పొందు-
త్యాగరాజ వరదుని నీయందు-బాగుగ ధ్యానించు భవ రోగమందు ॥

౨౭౩. నారాయణి—దేశాది

పల్లవి

భజన సేయు మార్గమును జూపవే-పరమ భాగవత భాగధేయ స॥ద్భ॥

అనుపల్లవి

అజుడు రుద్రుడాఖండల పవనజ-నిజ సూరులు గుమి గూడి నీదు చరణ॥

చరణము

సకల వేదశాస్త్ర పురాణాది దీప-సకల మంత్ర తంత్ర రూప సీతాప-
సకల దేవ రిపు సమర ప్రతాపసాధు త్యాగరాజనుత శ్రీరామ నిజ ॥

౧౭౪. సామ—ఆది

పల్లవి

శాంతము లేక సౌఖ్యము లేదు-సారస దళ నయన ॥ శాం ॥

అనుపల్లవి

దాంతునికైన వే-దాంతునికైన ॥ శాం ॥

చరణములు

దార సుతులు ధన ధాన్యము లుండిన-సారెకు జప తప సంపద కల్గిన ॥
ఆగమ శాస్త్రము లన్నియు చదివిన-బాగుగ సకల హృద్భావము తెలిసిన॥
యాగాది కర్మము లన్నియు జేసిన-భాగవతు లనుచు బాగుగ పేరైన ॥
రాజాధిరాజ శ్రీరాఘవ త్యాగ-రాజ వినుత సాధు రక్షక తన కుపు ॥

౧౭౫. బహుదారి—ఆది

పల్లవి

బ్రోవ భారమా రఘురామ-భువన మెల్ల నీవై నన్నొకని ॥ బ్రో ॥

అనుపల్లవి

శ్రీవాసుదే వాండకోట్ల కు-క్షిని యుంచుకో లేదా నన్ను ॥ బ్రో ॥

చరణము

కలశాంబుధిలో దయచే నమ-రులకై యదిగాక గోపి-
కలకై కొండ లెత్త లేదా-కరుణాకర త్యాగరాజుని ॥ బ్రో ॥

౧౭౬. ప్రతాపవరాళి—ఆది

పల్లవి

విన యాసకొని యున్నానురా-విశ్వరూపుడైన ॥ వి ॥

అనుపల్లవి

మనసారగ వీనుల విందుగ-మధురమైన పలుకు ॥ వి ॥

చరణము

సీతా రమణితో ఓమన గుంట లాడి గెల్చుట-
చేత నొకరి కొకరు-జూచి సా-
కేతాధిప నిజమగు ప్రేమతో బల్కుకొన్న ముచ్చట-
వాతాత్మజ భరతులు విన్నటుల త్యాగరాజ సన్నుత ॥ వి ॥

౨౭౭. నాగస్వరావళి—ఆది

ప ల్ల వి

శ్రీపతే నీ పద-చింతనే జీవనము ॥ శ్రీ ॥

అ ను ప ల్ల వి

నే పరదేశి నా గాసి-బాపవే చనువునదయ చేసి ॥ శ్రీ ॥

చ ర ణ ము

రాజాధి రాజ రవికోటి తేజ-పూజించి నిన్నింద్రాదులుది-
గ్రాజులై వెలయ లేదా-రాజిల్లు శ్రీత్యాగరాజునికి ॥ శ్రీ ॥

౨౭౮. స్వరావళి—ఝంప

ప ల్ల వి

ప్రారబ్ధ మిట్లుండగా ఒరుల నన-పని లేదు నీవుండగా ॥ ప్రా ॥

అ ను ప ల్ల వి

బాలగుణశీలజనపాల వరదకృపాల-
వాల కాలాతీత శూలధరవినుత నా ॥ ప్రా ॥

చ ర ణ ము

ఉపకారి నైనతే నపకారు లయ్యేరు-
కృపజూచితే మిగుల నెపము లెంచేరయా-
చపలచిత్తులు భక్తవేషులై నను జూచి-
శత్రులయ్యేరు శ్రీత్యాగరాజాప్త నా ॥ ప్రా ॥

౨౭౯. నవరసకన్నడ—దేశాది

ప ల్ల వి

పలుకు కండ చక్కెరను గేరునే-పణతులార జూడరే ॥ ప ॥

అ ను ప ల్ల వి

కొలువుకూటమునను గొలుచువారిని-
బిలచి దాశరథి ప్రేమమీర బలికే ॥ ప ॥

చ ర ణ ము

సురుల కామినీ మణుల గాన మా-దరణ నాలగించుచును శృంగా-
ర రసయుక్త వారరమణు లాడజూచి-
సరస త్యాగరాజ నుతునితోను పొగడే ॥ ప ॥

౭౮౦. నవరసకన్నడ—రూపక

పల్లవి

నిను వినా నా మదెందు-నిల్వదే హరిహరి ॥ ని ॥

అనుపల్లవి

కనులకు నీ సొగసెంతో-కమ్మి యున్నది గనుక ॥ ని ॥

చరణములు

నీదు కథలు వీనులందు-నిండి యున్నది రామ-
శ్రీద నీ నామము నోట-చెలగి యున్నది గనుక ॥ ని ॥

నేను ఎచట జూచినాను-నీవై యున్నది రామ-
భానువంశ తిలక నీదు-భక్తుడనుచు పేరు గనుక ॥ ని ॥

కపటమా మాట లెల్ల-కమ్మనైనది నా-
తపము యొక్క ఫలము నీవే-త్యాగరాజ సన్నుత ॥ ని ॥

౭౮౧. కోకిలధ్వని—ఆది

పల్లవి

కొనియాడే నాయెడ దయ వెలకు-కొనియాడేవుసుమీ రామ నిను॥

అనుపల్లవి

అనయము నీ మనసును కనిపొంగుచు-అంతరమున నతిప్రేమతో నిను॥

చరణము

వింత వింత మతములలో చొరబడి-వెత జెందగ లేదని నీ మనసున-
యింత దెలిసి త్యాగరాజ సన్నుత-యేవేళను నీ శుభ చరితమును॥ కొ॥

౭౮౨. కోకిలధ్వని—ఆది

పల్లవి

తొలి నేను జేయు పూజా-ఫల మీలాగే ॥ తొ ॥

అనుపల్లవి

వెల వేసి తీయగ వచ్చునా-వెత దీరునా మనసారగ ॥ తొ ॥

చరణము

పరమాత్మ నీ కాయాస బడ-పని లేదురా కరుణాకరా-
పర భక్తవేసము వేయు వేళ-వర్జ కాలమేమో త్యాగరాజనుత॥ తొ ॥

౨౮౩. ఫలరంజని—దేశాది

ప ల్ల వి

శ్రీనారసింహ్మా మాం పాహి-క్షీరాబ్ధి కన్యకా రమణ ॥ శ్రీ ॥

అ ను ప ల్ల వి

దీనార్తి నివారణ భవ్య గుణ-దితి తనయ తిమిర సూర్య త్రినేత్ర॥శ్రీ॥

చ ర ణ ము

ప్రహ్లాద పరాశర నారద హృ-త్పంకేరుహ నీరజ బంధో-
ఆహ్లాద కర భవరోగ సం-హర వరద త్యాగరాజాదివినుత ॥ శ్రీ ॥

౨౮౪. శహాన—దేశాది

ప ల్ల వి

గిరిపై నెలకొన్న రాముని-గురి తప్పక గంటి ॥ గి ॥

అ ను ప ల్ల వి

పరివారులు విరి సురటులచే నిలు-బడి విసరుచు కొసరుచు సేవింపగ॥

చ ర ణ ము

పులకాంకితుడై ఆనందాశ్రు-వుల నింపుచు మాట లాడవలెనని-
కలువరించకని పదిపూటలపై-గాచెదనను త్యాగరాజ వినుతుని ॥ గి ॥

౨౮౫. శహాన—దేశాది

ప ల్ల వి

నిజముగ నీ మహిమలు దెల్ప లేరు ॥ ని ॥

అ ను ప ల్ల వి

భజన చేయమని పలికిరిగాని-అజగజ సింహాస్య గాలాంతరమని॥ ని ॥

చ ర ణ ము

బుద్ధ్యను తల్లిని విషయ విటులకే-పొద్దు నొసగి పైకము లార్జించే-
సిద్ధులు సుజనుల సభకు రాలేరని-పెద్దలు శ్రీత్యాగరాజ వినుత ॥ ని ॥

౨౮౬. శహాన—రూపక

ప ల్ల వి

ఏమానతిచ్చేవో-ఏమెంచినావో ॥ ఏ ॥

అ ను ప ల్ల వి

నా మాటలు వినవో రామ-నా తల వ్రాలేమో ॥ ఏ ॥

చ ర ణ ము

యశ మాయువు సద్భక్తియు-యేకాంత చిత్తమో-
సుశరీర మొసంగే భా-సుర త్యాగరాజ వినుత ॥ ప ॥

౨౮౭. శహాన—రూపక

ప ల్ల వి

రఘుపతే రామ-రాక్షస భీమ ॥ ర ॥

అ ను ప ల్ల వి

భృగు సుత మద హరణ ముని-బృంద వందిత చరణ ॥ ర ॥

చ ర ణ ము లు

సరసీరుహ నయన సజ్జన హృదయ నికేతన-
ధరణీధర ధర సీతా మనోహర-
నిరవధిసుఖదాప్రమేయ నిరుపమ నారదసుగేయ-
కరధృతశరజాల నీలఘనవర్ణా-సురపాల ॥ ర ॥
తరుణారుణనిభ చరణ తపనవంశవిభూషణ-
వరుణాలయమదదమన వారణావన-
కరుణాకరగిరిశ చాపఖండన నిర్జితతాప-
పరిపూర్ణావతార పరభామినీదూర ॥ ర ॥
హరిహయపంకజభవనుత పురవైరిపరా-
శరహితన రవర వేషా తారకనామధేయ-
స్వరజితఘనరవపరేశ శతభాస్కరసంకాశ-
పరిపాలిత త్యాగరాజపాహి భక్తసమాజ ॥ ర ॥

౨౮౮. మోహన—ఆది

ప ల్ల వి

నన్ను పాలింప నడచి వచ్చితివో-నా ప్రాణనాథ ॥ న ॥

అ ను ప ల్ల వి

వనజనయన మోమునజూచుటే జీ-
వనమని నెనరున-మనసుమర్మము దెలిసి ॥ న ॥

చ ర ణ ము

సురపతి నీలమణి నిభతనువుతో-ఉరమున ముత్యపు సరుల చయముతో-
కరమున శర కోదండ కాంతితో-ధరణి తనయతో త్యాగరాజార్చిత ॥

౨౮౯. శహాన—చాపు

పల్లవి

ఊరకే కల్గునా రాముని భక్తి ॥ ఊ॥

అనుపల్లవి

సారెకును సంసారమున జొచ్చి-సారమని యెంచువారి మనసున॥ఊ॥

చరణములు

ఆలు సుతులు చుట్టాలు వరసద-నాలు కాయ బలాలు కనక ధ-
నాలు గల విభవాల కని ఆస్తి-రాలనే భాగ్య శాలులకు గాక ॥ ఊ ॥
మంచి వారిని పొడగాంచి సంతతము సే-
వించి యా మనవ్యాలగించి యాదరి సా-
ధించి సర్వము మరియుంచు దెలిసి భా-
వించి మదిని పూజించు వారికి గాక ॥ ఊ ॥
రాజసగుణ యుక్త పూజల నొనరించ-
కాజ సన్నుత త్యాగ రాజుని జిహ్వపై-
రాజిల్లు వర మంత్ర రాజసమునను స-దా జపించే మహ రాజులకు గాక॥

౨౯౦. మోహన—ఆది

పల్లవి

మోహన రామ ముఖ జిత సోమ-ముద్దుగ బల్కుమా ॥ మో ॥

అనుపల్లవి

మోహన రామ మొదటి దైవమా-
మోహము నీపై మొనసి యున్నదిరా ॥ మో ॥

చరణము

ధర మనుజావతార మహిమ విని-సుర కిన్నర కింపురుష విద్యాధర-
సురపతి విధి విభాకర చంద్రాదులు-కరగుచు ప్రేమతో-
వర మృగ పక్షి వా-నర తనువులచే-గిరిని వెలయు సీతా-
వర చిరకాలము గురి తప్పక మై-మరచి సేవించిరే-
వర త్యాగరాజవరదాఖిల జగ ॥ న్మో ॥

౮౧. ఉమాభరణ—ఆది

పల్లవి

నిజ మర్మములను దెలిసిన వారికి-నీ వలయించే దెందుకో రామ॥ ని॥

అనుపల్లవి

అజ గజ రక్షక గజ చర్మాంబ-రాది గుణ భేదముల లీల కల్గ జేసిన నీ ॥

చరణము

శ్రుతి శాస్త్ర పురాణ వివాది ష-ణ్మత నిష్ఠుల నామ పరాదుల-
క్షితి పతు లొంగ మతులుగా జేసిన-
క్షేమ-త్యాగరాజనుత శ్రీమనోహర నీ ॥

౮౨. మోహన—ఆది

పల్లవి

రామ నిను నమ్మినవారము-గామా సకల లోకాభి ॥ రా ॥

అనుపల్లవి

పామరజనదూర వరగుణఘృణా-
పాంగ శుభాంగ మునిహృదబ్జభృంగ ॥ రా ॥

చరణములు

వాలాయముగాను రాను జా-గేల సుగుణ శ్రీదశరథ నృ-
పాల హృదయానంద కర-లోల పాల వెలయు మిక-
ఫాల లోచన హృదయాల-యాప్త వర పాల కనక మయ-
చేల యిక పరాకేల యిపుడు న-మ్మోల నీకు మనసేల రాదు ॥ రా ॥
నీవే గతి యంటిని గాని-నే వేరే నెరుగను ముందర-
రావే నీ పద పంకజ భ-క్తి వే భావజారి నుత-
దేవ నీదు పద సేవ ఫలము మము-గావనే పతిత-
పావన త్రిదశ నాద నీయ్యు ముని-జీవనాసిశము బ్రోవవేల శ్రీరామ ॥
ధారాధర నిభదేహ జనా-ధారా దురితాఘ జలద స-
మీరా త్యాగరాజ హృదయా-గార సారహీన సం-
సారమందు వేసారి నిన్ను మన-సార నమ్మికొన గేరలేని నే-
నూరకే యిక విచార మందుటకు-మేరగాదు శ్రీరామ ॥ రా ॥

౨౯౩. మోహన—చాపు

పల్లవి

మాటి మాటికి దెల్పవలెనా-ముని మానసార్చిత చరణా ॥ మా ॥

అనుపల్లవి

కరుణాసాగర పరిపూర్ణ నీకు-సరి వేల్పులు లేరనుచు నివరకు-
మొరబెట్టిన నాపై యేల పరాకు-
వరులు జూతురు భాండమునకొక్క మెతుకు ॥ మా ॥

చరణములు

పంకజ సదనా సరస వినోదా-సంకటములు వేగమె దీర్పరాదా-
శంకరప్రియ సర్వాంతర్యామి గాదా-యింక నామది నీకు తెలియగ లేదా॥
శృంగార శేఖర సురవైరి రాజా-భంగ సుజన హృత్కుముద భరాజా-
మంగళ కర రూప జిత రాజి-గంగా జనక పాలిత త్యాగరాజ ॥ మా ॥

౨౯౪. మోహన—ఆది

పల్లవి

భవనుత నా హృదయమున రమించి-బడలిక దీర ॥ భ ॥

అనుపల్లవి

భవ తారక నాతో బహు బల్కిన-బడలిక దీర కమల ॥ భ ॥

చరణములు

పవనసుత ప్రియ తనకై తిరిగిన-బడలిక దీర-
భవనము జేరి నను వెరపించిన-బడలిక దీర కమలసం ॥ భ ॥
వరమగు నైవేద్యములను జేయని-బడలిక దీర-
పరవ లేక సరిపోయిన ట్లాడిన-బడలిక దీర కమలసం ॥ భ ॥
ప్రబల జేసి నను బ్రోచేననుకొన్న-బడిలిక దీర-
ప్రభువు నీవు త్యాగరాజునికి-బడలిక దీర కమలసం ॥ భ ॥

౨౯౫. మోహన—ఆది

పల్లవి

ఎందుకో బాగ తెలియదు ॥ ఎం ॥

అనుపల్లవి

అందకాడ శ్రీరామ ఈ తను-వస్థిరమని యీ కలి మానవులకు॥ ఎం॥

చరణములు

గట్టిగ రాళ్లను గట్టిన గృహముల-మట్టు మితము లేనట్టి పరిజనుల
చుట్టుకొన్న నిజ చుట్టాలుల కోరుల-పట్టుల కథితులకు-
పెట్ట లేక తమ పొట్ట సాగు కొ-న్నట్టి దేహముల రొట్టు చాంచులను-
గట్టిన ధనముల పెట్టెల తోడను-పెట్టి పొయ్యే మట్టు కనుంగొని॥ ఎం॥
కల్లలాడి కడుపు పల్లము నింపుట-కెల్ల వారి ధనమెల్ల జేర్చుకొని-
పల్లవాధరుల నెల్ల కని శునకపు-పిల్లల వలె తిరిగి వాళ్ల రోగములు-
కొల్లగా తగల తొల్లి పైకములు-మెల్లజార జనులెల్ల దూర పర-
మెల్ల బార భువి మళ్ల బుట్టు-ఫల్లమెల్ల కనుంగొని ॥ ఎం ॥
వంచకుల ననుసరించిన యలమట-యించుకైన సైరించలేక తమ-
సంచిత కర్మములంచు దెలిసి వే-రెంచువారల జూచి-
మంచువలె ప్రతి ఫలించే సంపద-లంచుకోరకను మంచి త్యాగరా-
జంచితముగ పూజించు నుతించు ప్ర-పంచ నాథుని భజించుదామనుచు॥

౨౯౬. కాపినారాయణి—దేశాది

పల్లవి

సరససామ దాన భేద దండ చతుర-సాటి దైవ మెవరే బ్రోవవే॥ స॥

అనుపల్లవి

పరమ శాంభ వా గ్రేసరుండనుచు-
బల్కు రావణుడు తెలియలేక పోయె ॥ స ॥

చరణము

హితవు మాటలెంతో బాగాబల్కితివి-సతముగా నయోధ్యనిచ్చేనంటివి-
సత సహోదరుని గాజుచేసి రాక-హతము జేసితివి త్యాగరాజ వినుత ॥

౨౯౭. సుపోషణి—రూపక

పల్లవి

రమించువా రెవరురా-రఘూత్తమా నినువినా ॥ ర ॥

అనుపల్లవి

శమాది షడ్గుణ గణా-సకల భువన జనులలో ॥ ర ॥

చరణము

రముయనే సుశర్మము-రామయనే శర్మము లస-
దమర వరుల కబ్బెనో-త్యాగరాజ సన్నుత ॥ ర ।

౨౯౮. శంకరాభరణ—ఆది

పల్లవి

మరియాద గాదురా ॥ మ ॥

అనుపల్లవి

కరుణాకర వారిని వీరిని-సరిజేసి జూచు చుండేది ॥ మ ॥

చరణము

రాగము తాళము రక్తి భక్తి జ్ఞాన-యోగము మరి యనురాగము లేని-
భాగవతులుదర శమనులే గాని-త్యాగరాజార్చిత తారక చరిత ॥ మ ॥

౨౯౯. శంకరాభరణ—ఆది

పల్లవి

ఏమి నేరము నన్ను బ్రోవ-నెంత భారము నావల్ల ॥ ఏ ॥

అనుపల్లవి

సానుజ రాజ వరదుడని మునుతె-స్న కీర్తి కల్ల లేదా నాపై ॥ ఏ ॥

చరణము

దీనబంధువని దేవదేవుడని-మానవ ఘనుడని ధన్యాత్ము డనుచును-
జ్ఞాన ధనులు గుణ గానము సేయ బి-రాన జూడవు త్యాగరాజార్చిత నాపై ॥

300. శంకరాభరణ—త్రిపుట

పల్లవి

ఎందుకీచలము నే-నెవరితో దెల్పుదు ॥ ఎం ॥

అనుపల్లవి

కందర్ప జనక నీ-కేకాంత జెప్పెనో హరిహరి ॥ ఎం ॥

చరణములు

కౌసల్య చెప్పెనో నీకే సమ్మతి లేదో-
అహల్య జెప్పెనో నన్నాదరించ బోకని ॥ ఎం ॥
కబరిభారిణి సీతాకాంత జెప్పెనో లేక-
శబరి జెప్పెనో నీకు శాంతమెందు బోయె ॥ ఎం ॥
బాలయౌ స్వయంప్రభా జెప్పెనో-
తాళ నాతరమా-శ్రీత్యాగరాజునిపై నీ ॥ ఎం ॥

౩౦౧. శంకరాభరణ—దేశాది

పల్లవి

ఎందుకు పెద్దల వలె బుద్ధియ్యవు-ఎందు బోదునయ్య రామయ్య ॥

అనుపల్లవి

అందరి వలె దాటి దాటి వదరితి-అందరాని పండాయ గదరా॥ ఎం॥

చరణము

వేద శాస్త్ర తత్త్వార్థములు దెలిసి-భేద రహిత వేదాంతము దెలిసి-
నాద విద్య మర్మంబులను దెలిసి-నాథ త్యాగరాజనుత నిజముగ॥ ఎం॥

౩౦౨. శంకరాభరణ—చాపు

పల్లవి

బుద్ధి రాదు బుద్ధి రాదు-పెద్దల సుద్దులు వినక ॥ బు ॥

అనుపల్లవి

బుద్ధి రాదు బుద్ధి రాదు-భూరి విద్యల నేర్చిన ॥ బు ॥

చరణములు

ధాన్య ధనముల చేత-ధర్మమెంతయు జేసి-
నాన్య చిత్త భక్తుల వాగమృత-పానము సేయక ॥ బు ॥
మానక భాగవతాది రామా-యణములు చదివిన-
మానుషావతార చరిత-మర్మజ్ఞుల జత గూడక ॥ బు ॥
యోగము లభ్యసించిన-భోగము లెంతో కలిగిన-
త్యాగరాజ నుతుడౌ రామ-దాసుల చెలిమి జేయక ॥ బు ॥

౩౦౩. శంకరాభరణ—రూపక

పల్లవి

భక్తి బిచ్చ మియ్యవే-భావకమగు సాత్వీక ॥ భ ॥

అనుపల్లవి

ముక్తి కఖిల శక్తికి త్రి-మూర్తుల కధి మేల్మి రామ ॥ భ ॥

చరణము

ప్రాణము లేని వానికి-బంగారు పాగ జుట్టి-
ఆణి వజ్ర భూషణ మిర-మందు బెట్టు రీతి-
జాణులకు పురాణాగమ-శాస్త్ర వేద జప ప్రసంగ-
త్రాణ కల్గి యేమి భక్త-త్యాగరాజనుత రామ ॥ భ ॥

308. శంకరాభరణ—ఆది

పల్లవి

ఎకట నిలచితే నీదు సొమ్ము-లేమి బోవురా ॥ ఎ ॥

అనుపల్లవి

నుకుటి వ్రాతగాని మట్టు మీరను-
నా తరమా తెలిసి మోస బోదునా ॥ ఎ ॥

చరణములు

సరా సరిగ జూతురా నాకు యవ-సరాల తెలియును వరాలనుగ జా-
లరా సకల దేవరాయ సునవి వి-నరా ఘహార సుందరాకార నా॥ ఎ॥
విదేహజారమణ దేవ బ్రోవ-నిదే సమయ మన్యదేవతుల వే-
డదే మనసు తెలియదేమి రాఘవ-యిదేటి శౌర్యము పదేపదే నా ॥
తరాన దొరకని పరాకు నాయెడ-ను రాను జేసితే సురాసురులు మె-
త్తురా యిపుడు యీహరామి తనమే-లరా భక్త త్యాగరాజనుత నా ॥

309. కేదార—ఆది

పల్లవి

మరచే వాడనా రామ నిను-మదన జనక ॥ మ ॥

అనుపల్లవి

మరకతాంగ నీయొక్క-మది నొంచవలదు ॥ మ ॥

చరణము

కాని మానవులు కరుణ లేక నాపై-లేని నేరము లెంచిన గాని-
శ్రీ నిజముగ నా చెంత జేరిన గాని-రాని నీ దయ త్యాగరాజనుత॥ మ॥

310. కోలాహల—దేశాది

పల్లవి

మదిలోన యోచన బుట్ట లేదా-మహారాజ రాజేశ్వరా॥ మ ॥

అనుపల్లవి

పది వేసములలో రామ వేసము-
బహు బాగనుచు కోరు నన్ను బ్రోవ ॥ మ ॥

చరణములు

ఇట్టి వేళ నీదు మట్టు జూపముని-యిల్లాలు నీతో ముచ్చటాడదో నా-
రట్టు నీ మనసు కెట్టు తోచెనో-రక్షించుటకు త్యాగరాజనుత ॥ మ ॥

౩౦౭. శంకరాభరణ—రూపక

పల్లవి

మనసు స్వాధీన మైన యా ఘనునికి-మరి మంత్ర తంత్రము లేల ॥

అనుపల్లవి

తనువు తాను గాదని యెంచు వానికి-
తపసు చేయ నేల దశరథ బాల ॥ మ ॥

చరణములు

అన్ని నీవనుచు యెంచిన వానికి-ఆశ్రమ భేదము లేల-
కన్ను గట్టు మాయలని యెంచు వానికి-కాంతల భ్రమ లేల దశరథ బాల ॥
ఆ జన్మము దుర్విషయ రహితునికి గ-తాగత మిక యేల-
రాజ రాజేశ నిరంజన నిరుపమ-రాజ వదన త్యాగ రాజ వినుత ॥ మ ॥

౩౦౮. శంకరాభరణ—రూపక

పల్లవి

వల్లగాదనక సీతావల్లభ బ్రోవు నా ॥ వ ॥

అనుపల్లవి

నీ వల్లనాటి భక్తచరితమెల్ల వ్రాయ నేలరా ॥ వ ॥

చరణము

స్తంభమునను తరు మరుగునను-డింభుడై యశోద ఒడిని-
దంభుడైన ముదుకుందుని-డాసి మరుగును-
సంభవించి యుగ యుగమున-సరస త్యాగరాజవినుత-
కుంభ రేచక విదులను-కోరి బ్రోచినావు నా ॥ వ ॥

౩౦౯. జనరంజని—దేశాది

పల్లవి

స్మరణే సుఖము రామ నామ-నరుడై బుట్టి నందుకు నామ ॥ స్మ ॥

అనుపల్లవి

వర రాజ యోగ నిష్ఠులౌ-వారి కానంద మందేటట్టు ॥ స్మ ॥

చరణము

రామ నామ శ్రవణమువల్ల-నామ రూపమే హృదయము నిండి-
ప్రేమ బుట్ట చేయగ లేద ని-ష్కామ త్యాగ రాజు సేయు నామ ॥ స్మ ॥

310. శంకరాభరణ—ఆది

పల్లవి

ఈ వరకు జూచినది చాలదా-యింకా రీతేనా ॥ ఈ ॥

అనుపల్లవి

పావనము చేయు శక్తి కనగని-పాపము కలదా కరివరద న॥ నీ ॥

చరణములు

శ్రీశరణా శుగాశన శయన ప-రేశ నీ పద కుశేశ యార్చనము-
నే జేయక దురాశచే భవపాశ-బద్ధుడై గాసి తాళని న ॥ నీ ॥
పరలోక భయము విరహితులైన-నరులు నాదుపై మరి యసూయల-
బరచిన బాధలు తరముగాక నీ-చరణ యుగములను శరణొందిన॥నీ॥
నాగాశనసదాగమన ఘృణా-సాగర నిన్ను వినాగ యెవరు నీ-
వే గతియని వేవేగ మొరలనిడు-త్యాగరాజుని రాగ రహిత నీ ॥ వీ ॥

311. కేదార—ఆది

పల్లవి

రామా నీపై తనకు-ప్రేమ బోదు సీతా ॥ రా ॥

అనుపల్లవి

తామరసనయన నీ-దేమో మాయగాని ॥ రా ॥

చరణములు

మనసు నీ పదములనే జేర-కనులు నీ రూపమునే కోర-
వీను నీ పేరులకే నోరూర-తనవై యివి నీ కరుణే రా ॥ రా ॥
జననీ జనకాప్తు లన్యులు-ధన కనక గురు వేల్పులు-
దినము నీవే యను మాటలు-అనగా యివి నా భూషణములు ॥ రా ॥
భోగాను భవములందు-బాగుగ బుద్ధి నీ యందు-
త్యాగరాజుని హృదయమందు-వాగీశానందమందు ॥ రా ॥

312. జనరంజని—ఆది

పల్లవి

విడజాలదురా నా మనసు-వినరా ॥ వి ॥

అనుపల్లవి

అడియాసలచే తగిలి నే-నార్తి బడిన పదంబులను ॥ వి ॥

చ ర ణ ము

తను వేపనులకు చనినా మరి-కనరానిది కనుగొనినా-
నినుగా భావించి సంతసిల్లిన శ్రీత్యాగరాజనుత ॥ వి ॥

3౧3. జనరంజని—చాపు

ప ల్ల వి

నా డాడిన మాట నేడు తప్పవలదు-నా తండ్రి శ్రీరామ ॥ నా ॥

అ ను ప ల్ల వి

ఏడాది నాడుగ యెడబాయనివాని-పోడిమిగ కాపాడుకునని చిన్న ॥

చ ర ణ ము

తలకు వచ్చిన బాధ-తలపాగకు సేతు-
వలచి నమ్మిన వాని-వలలోన తగులుదు-
ఇలభక్తి సాగర-మీద జేతునని-తల బోసి పల్కితివే-త్యాగరాజార్చిత ॥

3౧౪. హంసధ్వని—దేశాది

ప ల్ల వి

రఘునాయక నీ పాదయుగ-రాజీవముల నే విడజాల శ్రీ ॥ ర ॥

అ ను ప ల్ల వి

అఘజాలముల బార దోలి న-న్నాదరింప నీవే గతిగాద శ్రీ ॥ ర ॥

చ ర ణ ము

భవ సాగరము దాట లేక నే-బహు గాసి బడి నీ మరుగు జేరితిని-
అవనిజాధి పాశ్రితరక్షక-ఆనందకర శ్రీత్యాగరాజనుత ॥ ర ॥

3౧౫. హంసధ్వని—దేశాది

ప ల్ల వి

శ్రీరఘుకులమందు బుట్టి నీవు-సీతను చేకొనిన రామచంద్ర ॥ శ్రీ ॥

అ ను ప ల్ల వి

ఆరామమందు మునుల కోరిక-లీడేర సేయ బూనుకొన్న రామ ॥

చ ర ణ ము

వరరత్న పీఠమందు సుజ్జనము-పూజమి సురులచే గైకొన్న రామ-
పరమ భక్తులను పాలనంబు సేయు-సాకేతవాస త్యాగరాజనుత ॥ శ్రీ ॥

३०६. పూర్ణచంద్రిక—ఆది

పల్లవి

పలుకవేమి నా దైవమా-పరులు నవ్వేది న్యాయమా ॥ ప ॥

అనుపల్లవి

*అలుగ కారణ మేమిరా రామ నీ-వాడించినట్లు యాడిన నాతో॥ ప॥

చరణము

తల్లి తండ్రి భక్తి నొసగి రక్షించిరి-తక్కిన వారు లెంతో హింసించిరి-
తెలిసి యూరకుండే దెన్నాళ్లురా-దేవాది దేవ త్యాగరాజునితో॥ ప ॥

३०७. పూర్ణచంద్రిక—ఆది

పల్లవి

తెలిసి రామ చింతనతో నామము-సేయవే ఓమనసా ॥ తె ॥

అనుపల్లవి

తలపు లన్ని నిలిపి నిమిష మైన-తారక రూపుని నిజ మర్మములను॥

చరణములు

రామా యని చపలాక్షుల పేరు-కామాదుల పోరు వారి వేరు-
రామా యని బ్రహ్మమునకు పేరు-ఆమానవ జననార్తులు దీరు॥ తె ॥
అర్కమనుచు జిల్లెడి తరు పేరు-మర్కట బుద్ధిని లెట్లా దీరు-
అర్కుడనుచు భాస్కరునికి పేరు కు-తర్కమనే అంధకారము దీరు ॥ తె ॥
అజ మనుచును మేషమునకు పేరు-నిజ కోరిక లేలా గీడేరు-
అజుడని వాగీశ్వరునికి పేరు-విజయము కల్గును త్యాగరాజ నుతుని ॥

३०८. దేవగాంధారి—ఆది

పల్లవి

కొలువై యున్నాడే కోదండ పాణి ॥ కొ ॥

అనుపల్లవి

సలలిత మతులై సారెకు శీలులై-వలచుచు కోరి వచ్చి సేవింపరే॥ కొ॥

చరణములు

జనకజ భరతాదులతో మంచి నైవేద్యంబులు-
చనువున వేడుక నారగించి మెరుపు కోట్ల నేరు-
కనక పటము సొమ్ములను ధరించి వేదోక్తమైన-
సనక వచనములచే తోషించి శ్రితుల పోషించి ॥ కొ ॥

వరమగు వాసనలు పరిమళింప సన్నిధిలో వెలుగుచు-
సురవార సతులు బాగ నటింప అదిగాక-
పరాశర నారద మునులెల్ల నుతింప యెంతెంతో నెనరున-
సురపతి వాగీశులు సేవింప మేను పులకరింప ॥ కొ ॥
ఉడురాజ ముఖుడు శేషశయ్య పైని చెలంగగ కని-
పుడమి కుమారి సుగంధము బుయ్య నమ్మిన వారల కే-
కడకంటిన కోరిన వరమియ్య త్యాగరాజు నెనరున-
అడుగడుగుకు మడుపుల నందియ్య శ్రీరామయ్య ॥ కొ ॥

3౧౯. దేవగాంధారి—ఆది

పల్లవి

మరవకరా నవ-మన్మథ రూపుని ॥ మ ॥

అనుపల్లవి

మరవకరా నవ-మన్మథ రూపుని ॥ మ ॥

చరణములు

నీటో మెల్లని మాటో కన్నుల-తేటో మరి వలువాటో మనసా ॥ మ ॥
కులకో పావుల గిలుకో కబురపు-పలుకో చెక్కుల తళుకో మనసా ॥
విల్లో ఘంటల ఘల్లో సుమముల-యిల్లో సేనపు కొల్లో మనసా॥ మ ॥
కేలో వుంగరాలో బంగరు-య్యాలో చెంత సిల్లాలో మనసా ॥ మ ॥
శరమో కనకాంబరమో శ్రీకర-యురమో బ్రోచే వరమో మనసా ॥
ఆ జన్మము హృద్దాజీవముతో-పూజించుర త్యాగరాజ నుతుని మనసా॥

3౨౦. దేవగాంధారి—దేశాది

పల్లవి

వినరాదా నా మనవి ॥ వి ॥

అనుపల్లవి

కనకాంగ కావేటి రంగ శ్రీ-కాంత కాంతలెల్ల కామించి పిలచితే॥ వి॥

చరణము

తేజినెక్కి బాగ తెరువునరాగా-రాజసతులు జూచి రమ్మని పిలచితే ॥
భాగధేయ వైభోగ రంగ శ్రీ-త్యాగరాజనుత తరుణులు పిలచితే ॥ వి ॥

౩౨౧. దేవగాంధారి—ఆది

పల్లవి

శ్రీరఘువర కరుణాకర నీపద-చింతనమే జీవనము ॥ శ్రీ ॥

అనుపల్లవి

వారణ రక్షక భక్తజనాఘ ని-వారణ సస్మృదు భాషణ సద్గుణ ॥

చరణములు

మార మారనుత నా మనవిని విను-మా రమారమణ మరవకురా సుకు-
మార మారసనమున నీ నామము-మారు మారు బల్కను దయచేయుము॥
వారి వారి మంచికి తగినట్టు-వారి వారి భాగ్యము లీవాదే-
వారి వారి దానిల శంబర జీ-వారి వారిజాసన జనక హరే ॥ శ్రీ ॥
రాజ రాజ వందిత పదయుగ దిన-రాజ రాజ నయన పాలితామర-
రాజరాజ పూజిత శ్రీత్యాగ-రాజ రాజ రాఘవ నను బ్రోవుము॥ శ్రీ॥

౩౨౨. దేవగాంధారి—ఆది

పల్లవి

కరుణా సముద్ర నను-కావవే శ్రీరామభద్ర ॥ క ॥

అనుపల్లవి

శరణాగత హృచ్ఛిద్ర-శమన నిర్జిత నిద్ర ॥ క ॥

చరణము

నా పాపము నాతో నుంటే-శ్రీప నీ బిరుదు కేమి బ్రతుకౌ-
యేపాపుల శాపమో-యెందు కీచలము త్యాగరాజనుత ॥ క ॥

౩౨౩. దేవగాంధారి—ఆది

పల్లవి

క్షీరసాగర శయన నను-చింతల బెట్ట వలెనా రామ ॥ క్షీ ॥

అనుపల్లవి

వారణ రాజును బ్రోవను వేగమె-వచ్చినది విన్నానురా రామ ॥

చరణము

నారీమణికి చీర లిచ్చినది-నాడే నే విన్నానురా-
ధీరుఁడౌ రామదాసుని బంధము-దీర్చినది విన్నానురా-
నీరజాక్షికై నీరధి దాటినదీ-నీ కీర్తిని విన్నానురా-
తారక నామ త్యాగరాజనుత-దయతో నేలుకోర రామ ॥ క్షీ ॥

3౨౮. దేవగాంధారి—రూపక

పల్లవి

నా మొరాలకింప వేమి శ్రీరామ ॥ నా ॥

అనుపల్లవి

నీ మహిమలు విని నే-నెంతో నెరనమ్మితి ॥ నా ॥

చరణములు

ఒక వనచరుడల నాడు సహోదర బాధల తా
ళక మొరలిడ బ్రోచితివి తనకు సుగ్రీవము కాదా ॥ నా ॥
ఒక నిశిచరుడన్న మాట ఓర్వక శరణనగా-
శుక వచన ములగు నాడు పలుకులన్ని విభీషణమా ॥ నా ॥
పూసలు గుచ్చిన యటువలె పూని భజించగా-
ఆసలు గలి త్యాగరాజు దాసుడనుచు తెలిసి ॥ నా ॥

3౨౯. దేవగాంధారి—ఆది

పల్లవి

సీతావర సంగీత జ్ఞానము-ధాత వ్రాయవలెరా రామ ॥ సీ ॥

అనుపల్లవి

గీతాద్యాఖిలోపనిషత్సార-భూత జీవన్ముక్తుడౌటకు ॥ సీ ॥

చరణము

ఆకాశ శరీరము బ్రహ్మమనే-ఆత్మారాముని తో సరిజూచుచు-
లోకాదులు చిన్మయమని సుస్వర-లోలుడౌ త్యాగరాజ సన్నుత ॥ సీ ॥

3౩౦. దేవగాంధారి—ఆది

పల్లవి

శ్రీతులశమ్మ మా యింట నెలకొనవమ్మ ॥ శ్రీ ॥

అనుపల్లవి

ఈమహిని నీసమాన మెవరమ్మ బంగారు బొమ్మ ॥ శ్రీ ॥

చరణము

కరుకు సువర్ణపు సొమ్ములు బెట్టి-సరిగె చీర ముద్దు గురియగ గట్టి-
కరుణ జూచి శిరులను ఒడిగట్టి-వరదుని కరమునను బట్టి ॥ శ్రీ ॥

ఉరమున ముత్యపు సరులశియాడ-సురతరుణులు విన్నుకని కొనియాడ-
వరమును లష్టదిగీశులు వేడ-వరదుడు నిను ప్రేమ జూడ ॥ శ్రీ ॥
మరవక పారిజాత సరోజ-కురువక వకుళ సుగంధరాజ-
వర సుమములచే త్యాగరాజ-వరద నిను పూజసేతు ॥ శ్రీ ॥

3౨౪. ఆరభి—రూపక

ప ల్ల వి

జూతాము రారె-సుదతులార రంగపతిని ॥ జూ ॥

అ ను ప ల్ల వి

సీత పతి పూజ్యుడట-శృంగార శేఖరుడట ॥ జూ ॥

చ ర ణ ము లు

సరిగంచు శాలవట-చౌకట్లు పోగులట-
కురువంపు ప్రాయమట-పరమాత్ముడట రంగని ॥ జూ ॥
ముఖ నిర్జిత చంద్రుడట-ముద్దు మాట లాడునట-
సుఖ మొసంగి బ్రోచునట-సుందరాంగుడట రంగని ॥ జూ ॥
ఆగమ సంచారుడట-అఖిల జగత్పాలుడట-
త్యాగరాజ సన్నుతుడట-తరుణులార రంగపతిని ॥ జూ ॥

3౨౫. ఆరభి—ఆది.

ప ల్ల వి

సాధించెనే ఓమనసా ॥ సా ॥

అ ను ప ల్ల వి

బోధించిన సన్మార్గ వచనముల-బొంకు చేసి తా పట్టినపట్టు ॥ సా ॥

చ ర ణ ము లు

సమయానికి తగు మాట లాడెనె ॥ సమ ॥
దేవకి వసుదేవుల నేగించినటు ॥ సమ ॥
రంగేశుడు సద్గంగా జనకుడు-సంగీత సాంప్రదాయకుడు ॥ సమ ॥
గోపీ జన మనోరథ మొసంగ లేకనే-గేలియు జేసేవాడు ॥ సమ ॥
వనితల సదా సొక్క చేయుచును ప్రొక్క జేసే పరమాత్ము డదియుగాక-
యశోద తనయుడంచు ముదంబునను ముద్దు బెట్ట నవ్వుచుండు హరి ॥

పరమ భక్త వత్సలుడౌ సుగుణ పారావారుం డాజన్మ మనఘుడీ కలి-
బాధల దీర్చువాడనుచు నే హృదాంబుజమున జూచు చుండగ ॥ సమ ॥
హరే రామచంద్ర రఘు కులేశ మృదు సుభాష శేష శయన-
పర నారీ సోదరాజ విరాజ తురగ రాజ రాజనుత నిరామయాఘ న్ను
సరసీరుహ దళాక్ష యనుచు వేడుకొన్న నన్ను తా బ్రోవకను॥ సమ ॥
శ్రీ వేంకటేశ స్వప్రకాశ సర్వోన్నత సజ్జన-
మానస నికేతన కనకాంబరధర లస న్మకుట-
కుండల విరాజిత హరే యనుచు నే పొగడగా-
త్యాగరాజ గేయుడు మానవేంద్రు డయిన రామచంద్రుడు ॥ సమ ॥
సద్భక్తుల నడత లిట్లనెనే అమరికగా నా పూజ గొనెనే-
అలుగ వద్దనెనే విముఖులతో చేర బోకు మనెనే-
వెత కలిగితే తాళు కొమ్మనెనే దమశమాది-
సుఖదాయకుడగు శ్రీత్యాగరాజ నుతుడు చెంతరాకనే ॥ సా ।

3౨౯. ఆరభి—దేశాది

పల్లవి

నా మొరలను విని యేమర వలెనా-పామర మనుజులలో ఓ రామ ॥

అనుపల్లవి

తోమర నారాచములై మనసుకు-తో చేనా భక్తపాప మోచన ॥

చరణములు

ఇభరాజేంద్రుడు యొక్కువైన లంచ మిచ్చిన దేమిరా-
సభలో మానము బో సమయంబున సతి యేమిచ్చెనురా ఓరామ॥నా॥
భాగవతాగ్రేసర రసికావన-జాగరూకుడని పేరే-
రాగ సార యుత ప్రేమ భక్త జన-రక్షక త్యాగరాజ వందిత ॥ నా ॥

33౦. ఆరభి—ఆది

పల్లవి

చాలా కల్లలాడుకొన్న-సౌఖ్య మేమిరా ॥ చా ॥

అనుపల్లవి

కాలము పోన్మాట నిలుచును-కల్యాణ రామ నాతో ॥ చా ॥

చ ర ణ ము

తల్లి తండ్రి నే నుండ-తక్కిన భయమేల యని-
పలుమారు నీ వెన్నో బాసలు జేసి-
ఇలలో సరివారలలో-యెంతో బ్రోచుచుండి పె
ద్దలతో బల్కి మెప్పించి త్యాగరాజునితో ॥ చా ॥

౩౩౧. ఆరభి—రూపక

ప ల్ల వి

నాద సుధారసం బిలను-నరాకృతాయెరా మనసా ॥ నా ॥

అ ను ప ల్ల వి

వేద పురాణాగమ శాస్త్రాదుల కాధారమౌ ॥ నా ॥

చ ర ణ ము

స్వరములు యారొంటు ఘంటలు వర రాగము కోదండము-
దురనయ దేశ్యము త్రిగుణము నిరతి గతి శరమురా-
సరస సంగతి సందర్భము గల గిరములురా-
ధరభజనే భాగ్యమురా త్యాగరాజు సేవించు ॥ నా ॥

౩౩౨. ఆరభి—చాపు

ప ల్ల వి

ఓ రాజీవాక్ష ఓరజూపులు జూచే-వేరా నే నీకు వేరా ॥ ఓ ॥

అ ను ప ల్ల వి

నేరని నాపై నేరము లెంచితే-కారాదని పల్కేవారు లేని నన్ను ॥ ఓ ॥

చ ర ణ ము లు

మక్కువతో నిను మ్రొక్కిన జనులకు-
దిక్కు నీవని యతి గ్రక్కున బ్రోతువ-
నెక్కువ సుజనుల యొక్క మాటలు విని-చక్కని శ్రీరామదక్కితిగదరా॥
మితి మేర లేని ప్రకృతిలోన తగిలి నే-మతిహీనుడై సన్నుతి చేయనేరక-
బతిమాలి నీవే గతియని సిరన-మ్మితి గాని నిను మరచితినా సంతతము ॥
మావర సుగుణ ప్రమావర సన్నుత-దేవర దయచేసి బ్రోవగ రాదా-
పావన భక్త జనావన మహానుభావ త్యాగరాజ భావిత యింకను॥ ఓ ॥

333. గరుడధ్వని—దేశాది

పల్లవి

ఆనంద సాగరమీదని దే-హము భూమి భారము రామ బ్రా॥హ్మా॥

అనుపల్లవి

శ్రీనాయకాఖిల నైగమా-శ్రిత సంగీత జ్ఞానము బ్రా ॥ హ్మా ॥

చరణము

శ్రీవిశ్వనాథాది శ్రీకాంత విధులు-పావన మూర్తులుపాసించ లేదా-
భావించి రాగ లయాదుల-భజియించే శ్రీత్యాగరాజనుత ॥ ఆ ॥

334. గరుడధ్వని—రూపక

పల్లవి

తత్వ మెరుగ తరమా పర ॥ త

అనుపల్లవి

తత్వమసి యనే వాక్యార్థము రామ నీవను పర ॥ త ॥

చరణము

తామస రాజస గుణముల-తన్నుకోళ్లు పోదయా-
రామ భక్తుడైన త్యాగ-రాజ వినుత వేద శాస్త్ర ॥ త ॥

335. అఠాణ—రూపక

పల్లవి

భజన సేయ రాదా రామ ॥ భ ॥

అనుపల్లవి

అజ రుద్రాదులకు సతత-మాత్మ మంత్రమైన రామ ॥ భ ॥

చరణములు

కరకు బంగారు వల్వ-కటినెంతో మెరయగ-
చిరు నవ్వులు గల ముఖమున-చింతించి చింతించి ॥ భ ॥
అరుణాభాధరమున-సురచిర దంతావళిని-
మెరయు కపోల యుగమునను-నిరతమునను రామనామ ॥ భ ॥
బాగుగ మానస భవ-సాగరమునను తరియింప-
త్యాగరాజు మనవిని-తారకముగ రామనామ ॥ భ ॥

33౬. అఠాణ—త్రిపుట

పల్లవి

ఏపాపము జేసితిరా నీ-కేపాటైన దయరాదు నే ॥ నే ॥

అనుపల్లవి

నీ పాదములను కన మొరలిడితే-నీపాటున వినవిని నట్లుండుటకు నే ॥

చరణములు

నాద రూపుడవని విని నే శ్రీ-నాథ నిను నమ్మితి నే-
నదపురమునను డిలనే న-న్నాదరింపక యూరకుండుటకు నే ॥ నే ॥
గారవింప దయ రాదా పాలు-గారు మోము జూప రాదా-
యూరకుండుట మరియాదా నా-యూరా దెల్పువా రెవ్వరు లేరా ॥
ఎందుకనుచు సైరింతునురా రామ-ముందు వెనక తోచదురా-
ముందర నిలిచి బలుకరా నా-యందు నీకు యీ వరకు మరపురా ॥
కన్న వారిని వేడినానా నా-యన్న బిన్నాడు కొన్నానా-
నిన్ను నమ్మినవాడుగానా ముని-సన్నుత కపటము లన్న నాతోనా॥ ఏ॥
వినవయ్య ఇనకుల ధనమా రామ-నిన్ను నమ్మి యింక దురితమా భ-
వనమున నీకిది ఘనమా నా-మన సిటువంటి దనుచును దెలుపుమా ॥
సదయుడై యింక పరాకా నా-హృదయ వాసుడు నీవే గాక-
ఇది బుద్ధ్యనుచు దెల్ప లేక నాడు-మొదలుగాను యూరకున్నావు గాక॥
రాజశేఖర సన్నుతాంగ త్యాగ-రాజ హృదాబ్జ సుభృంగ-
రాజిత కరుణాపాంగ రతి-రాజ జనక పాప ధ్వాంత పతంగ ॥ ఏ ॥

33౭. అఠాణ—ఆది

పల్లవి

చెడే బుద్ధి మానురా ॥ చె ॥

అనుపల్లవి

ఇడే పాత్ర మెవరో-జూడరా ॥ చె ॥

చరణము

భువ్యాశికి తగు ఫలము కల్గునని-బుధులు బల్క విన లేదా మనసా-
శ్రీవాసుదేవ సర్వమనుచును-చింతించర త్యాగరాజ వినుతుని ॥ చె ॥

33౮. అఠాణ—ఆది

పల్లవి

ఏల నీదయ రాదు పరాకు జేసే-వేల సమయము గాదు ॥ ఏ ॥

అనుపల్లవి

బాల కనక మయ చేల సుజన పరి-పాల శ్రీరమాలోల విధృత శర-
జాల శుభద కరుణాల వాల ఘన-నీల నవ్య వనమాలి కాభరణ ॥

చరణములు

రారా దేవాదిదేవ రారా మహానుభావ రారా రాజీవనే-
త్రా రఘువర పుత్రా సారతరసుధా పూరహృదయ పరి-
వారి జలధి గంభీర దనుజ సంహార దశరథ కు-
మార బుధజన విహార సకల శృతి సార జలజముఖ ॥ ఏ ॥
రాజాధి రాజా ముని పూజిత పద రవి రాజ లోచన శ-
రణా అతి లావణ్య రాజ ధరనుత విరాజ వాహా సుర-
రాజ వందిత పదాజ జనక దినరాజ కోటి సమ-
తేజ దనుజ గజరాజ నిచయ మృగరాజ నాదుపై ॥ ఏ ॥
యాగ రక్షణ పరమ భాగవతార్చిత యోగీంద్ర సుహృ-
ద్భావిత ఆద్యంతరహిత-నాగ శయన వర-
నాగ వరద పున్నాగ సుమధర సదాఘ మోచన స-
దాగతిజదృపదాంగమాంతచర రాగరహిత శ్రీత్యాగరాజనుత ॥ ఏ ॥

33౯. అఠాణ—ఆది

పల్లవి

కట్టు జేసినావు రామ బందు ॥ క ॥

అనుపల్లవి

మట్టు మితము లేనిట్టి దేవతా-మతములలో నోరబడుదామంటే ॥

చరణము

మా మతములను లలాటమున పి-
తామహుడు వ్రాయ లేదనుచు మరి మరి-
కామ మదములకు హేతు వనుచు ని-ష్కామ త్యాగరాజుకు తోచే॥ క ॥

౩౮౦. అఠాణ—రూపక

పల్లవి

నారద గాన లోల-నతజన పరిపాల ॥ నా ॥

అనుపల్లవి

నీరద సమనీల-నిరుపమ గుణశీల ॥ నా ॥

చరణము

నీవు లేక యే తనువులు-నిరతముగా నడుచును-
నీవు లేక యే తరువులు-నిక్కముగా మొలుచును-
నీవు లేక యే వానలు నిత్యముగా గురుసును-
నీవు లేక త్యాగరాజు-నీ గుణముల నెటు బాడును ॥ నా ॥

౩౮౧. అఠాణ—ఆది

పల్లవి

శ్రీప్రియ సంగీ-తో పాసన చేయవే ఓమనసా ॥ శ్రీ ॥

అనుపల్లవి

తాపసజన మానస ధనమే త్రి-తాప రహిత సప్త స్వరచారి ॥ శ్రీ ॥

చరణము

రంజింప జేసే రాగంబులు-మంజుళమగు యవతారము లెత్తి-
మంజీరము ఘల్లని నటించే-మహిమ దెలియు త్యాగరాజ నుతుడగు ॥

౩౮౨. కన్నడ—చాపు

పల్లవి

భజ రే భజ మానస రామం ॥ భ ॥

అనుపల్లవి

భజ రే భజ మానస రామం-అజముఖ శుక వినుతం శుభచరితం ॥

చరణములు

నిర్మిత లోకం నిర్జిత శోకం పాలిత ముని జన మధునా నృప పాకం ॥ భ ॥
శంకర మిత్రం శ్యామల గాత్రం-కింకర జన గణ తాపత్రయ తమోమిత్రం॥
భూసమ శాంతం భూజా క్రాంతం-
పార మఖిలదం త్యాగరాజ హృద్ధ్వాంతం ॥ భ ॥

౩౮౩. అఠాణ—ఆది

పల్లవి

అట్లా బలుకుదు విట్లా బలుకుదు-వందు కేమి సేతు రామ నీ ॥ అ ॥

అనుపల్లవి

తోట్లార్భకుల నూతువు మరి మరి-తోచినట్లు గిల్లుదువు శ్రీరామనీ ॥

చరణము

జీవుల శిక్షించగ నేర్తువు చిరం జీవులుగా జేయ నేర్తువురా-
భావ మెరిగి బ్రోతువు సద్భక్త-భాగధేయ శ్రీత్యాగరాజ వినుత ॥ అ ॥

౩౮౪. అఠాణ—ఆది

పల్లవి

ముమ్మూర్తులు గుమి గూడి పొగడే-ముచ్చట వినుకోరే ॥ ము ॥

అనుపల్లవి

సమ్మతిగా రాజు కొడుకనగా విని-సంశయము దీరగా శ్రీరాముని॥ము॥

చరణము

రోసముతో రఘురాముని గుణములు-రూఢిగ తమ గుణములనిట్టు వ్రాసి-
త్రాసుననిడ సరినిల్వగ లేదని-త్యాగరాజ నుతుడెవ్వడో యనుచును ॥

౩౮౫. కన్నడ—ఆది

పల్లవి

నిన్నాడ నేల నీరజాక్ష ॥ ని ॥

అనుపల్లవి

కన్నవారి పైని-కాక సేయ నేల ॥ ని ॥

చరణములు

కర్మానికే తగిన కార్యములు నడిచీని-ధర్మానికే తగినట్టు దైవము బ్రోచీని॥
చిత్తానికి తగిన సిద్ధియు కల్గీని-విత్తానికి తగినట్టు వేడుక నడిచీని ॥ ని ॥
సత్యరూప నిన్ను సన్నుతి జే-తత్వము దెలిసిన త్యాగరాజునికి ॥ ని ॥

౩౮౬. కన్నడ—రూపక

పల్లవి

సాకేత నికేతన-సాకేననగ లేదా ॥ సా ॥

అనుపల్లవి

నీకే మరులైతిని-నీకేల యీ గుణము ॥ సా ॥

చరణము

రాకేందు ముఖ యింత పరాకేమి నెనరున నీ-
రాకే మిగుల కోరితి రాకేశి హారణా-
రాకేమైన జెప్పకురా కేకలు వేతుర-
రా కేశవ శ్రీత్యాగరాజనుత శుభచరిత ॥ సా ॥

౩౮౭. కన్నడ—త్రిపుట

పల్లవి

ఇదే భాగ్యము గా-కేమి యున్నదిరా రామ ॥ ఇ ॥

అనుపల్లవి

సదా నీ పద పంకజములకు-సమ్మతమున పూజించువా ॥ ఇ ॥

చరణములు

ఆశ పాశ తెగకోసి అన్నియు మదిరోసి కర్మము-
బాసి నిను కరుణా వారాసి యని పూజ జేసి సత్సంగతి-
జేసి మేను గాసి జెందక శ్రీశ దేవాధీశ నిను కా-
శీశనుతుడని ఆశు సిమెడ కేశభక్తియు జేసిన వా ॥ ఇ ।
సుందర దశరథ-నందన హృదయార-
విందమున నిన్నుంచి తానే బ్రహ్మా-నంద మనుభవించి సంతతమును-
ఇందుధరు మొదలందరిని సుర-బృంద భూసుర బృందముల తా-
నెందుకని నానందముగ నీ-యందు భావన జెందుచుండువా ॥ ఇ ।
భోగి శయన నీ-వే గతియని బట్టి-
రాగాదుల తోటి పూరిత భవ-సాగరమున దాటి అదియుగాక-
యాగపాలన జాగరాక స-దాగతిజ హిత యోగినుత వే-
దాగమాదుల వేగ నుతినిడు-భాగవతులకు త్యాగరాజ నీ ॥ ఇ ।

౩౮౮. బిలహరి—ఆది

పల్లవి

నాజీవాధార-నా నోము ఫలమా ॥ నా ।

అనుపల్లవి

రాజీవ లోచన-రాజరాజ శిరోమణి ॥ నా ।

చ ర ణ ము

నా చూపు ప్రకాశమా-నా నాసిక పరిమళమా-
నా జప వర్ణరూపమా-నాదు పూజా సుమమా త్యాగరాజనుత ॥

౩౮౯. బిలహరి—ఆది

ప ల్ల వి

దొరుకునా యిటువంటి సేవ ॥ దొ ॥

అ ను ప ల్ల వి

దొరుకు నాల్ప తప సొనరించిన భూ-సుర వరులకునైన సురులకైన ॥

చ ర ణ ము లు

తుంబురు నారదులు సుగుణ కీర్త-నంబుల నాలాపము సేయగా-
అంబరీష ముఖ్యులు నామము సే-యగ జాజులుపై చల్లగా-
బింబా ధరులగు సురవార యువ-వేణులు నాట్యము లాడగా-
అంబుజ భవ పాకారు లిరుగడల-నాన్వయ బిరుదావళిని పొగడగ-
అంబర వాస సతులు కర కంక-ణంబులు ఘల్లని విసరగ మణి హా-
రంబులు కదలగ నూచే ఫణి త-ల్పంబున నెలకొన్న హరిని కనుగొన ॥
మరకత మణి సన్నిభ దేహంబున-మెరుగు కనక చేలము శోభిల్ల-
చరణయుగ నఖావళి కాంతులు-చందురు పిల్లల నేగిరా-
వర నూపురము వెలుగ కర యుగమున-వజ్రపు భూషణములు మెరయ-
ఉరమున ముక్తా హారములు మరియు-నుచితమైన మకర కుండలంబులు
చిరునవ్వులు గల వదనంబున ముం-గురు లద్దంపు కపోలము ముద్దు-
గురియు దివ్య ఫాలంబున తిలకము-మెరసే లావణ్య నిధిని కన ॥ దొ ॥
తామస గుణ రహిత మునులకు పొగడ-తరముగాక నే భ్రమసి నిల్వగా-
శ్రీమత్కనకపు తొట్లపైని-చెలువొంద కొలువుండగా-
కామిత ఫలదాయకియౌ సీతా-కాంతుని కని యుప్పొంగగా-
రామ బ్రహ్మ తనయుడౌ త్యాగ-రాజు తా బాడుచు నూచగా
రాముని జగదుద్ధారుని సురరిపు-భీముని త్రిగుణాతీతుని పూర్ణ-
కాముని చిన్మయ రూపుని సద్గుణ-ధాముని కనులార మదిని కనుగొన ॥

౩౫౦. బిలహరి—త్రిపుట

పల్లవి

నరసింహా-నను బ్రోవవే-శ్రీలక్ష్మి ॥ న ॥

అనుపల్లవి

కొరమాలిన నరుల-కొనియాడను నేను-పరమపావన నాపాలి శ్రీలక్ష్మి ॥

చరణములు

నీను భక్తాగ్రేసరుడు ప్రహ్లాదు డపుడా కనకకశ్యపు-
వాడు కోర్వక నిన్ను శరణని-యానుకోమన గాదినాక్ష ॥ న ॥
ఎందుకని సైరింతు నీ మన-సును తెలియనిదేసీ లోకుల-
నింక కోర్వక నిన్ను కోరి-నందు కెంతని కరుణాజూతువో ॥ న ॥
నీ జపము నీ స్మరణ నీ పద-పూజ నీ వారి చెలిమి యొసగి-
రాజిగా దయ చేయు త్యాగ-రాజ సన్నుత తరముగాదు ॥ న ॥

౩౫౧. బిలహరి—ఆది

పల్లవి

కోరివచ్చినయ్య కోదండపాణి నిను నే ॥ కో ॥

అనుపల్లవి

సూరి వినుత యొకొ-సు దర మూర్తివటంచు ॥ కో ॥

చరణము

మెంతు గుణములచే-నిండుకొన్నావటంచు-
ఖండ రాజాధి రాజ త్యాగ రాజు నీవాడటంచు ॥ కో ॥

౩౫౨. బిలహరి—ఝంప

పల్లవి

తొలి జన్మమున జేయు-దుడుకు దెలిసెను రామ ॥ తొ ॥

అనుపల్లవి

నీ మహిమ ఫలమే మొ-అరచేతి పుంటి కద్దము వలె నా ॥ తొ ॥

చరణము

రాగి పయిరుల చెంత-రమ్యమౌ వరి మొలక-రాజిల్ల నేర్చునటరా-
నాగశయన-త్యాగరాజ పాపము కోను-నాపు పుణ్యము చెలగునా నేను ॥

౩౯౩. బిలహరి—రూపక

పల్లవి

ఇంతకన్నానంద-మేమి ఓరామ రామ ॥ ఇం ॥

అనుపల్లవి

సంతజనుల కెల్ల-సమ్మతై యుండుగాని ॥ ఇం

చరణములు

ఆడుచు నాదమునపాడుచు నెదుటర-
వేడుచు మనసున-గూడి యుండేదిచాలు ॥ ఇం ॥
శ్రీహరి కీర్తనచే దేహాది యింద్రియ స-
మూహములు మరచి సోహమైనదే చాలు ॥ ఇం ॥
నీజపములు వేళ నీ జగములు నీవై-రాజిల్లునయ త్యాగరాజనుత చరిత॥

౩౯౪. బిలహరి—ఏక

పల్లవి

వాసుదేవ నరగుణ మామవ ॥ వా ॥

అనుపల్లవి

వాసవ హృదయ ని-వాస చిద్విలాస ॥ వా ॥

చరణములు

సాగర శయన భవ సాగర తారక ॥ వా ॥
నీరజ నయన ఘన నీల సుజన పాల ॥ వా ॥
భాగవత ప్రియ త్యాగరాజార్చిత ॥ వా ॥

౩౯౫. శుద్ధసావేరి—ఆది

పల్లవి

లక్షణములు గల శ్రీరామునికి ప్ర-దక్షిణ మొనరింతము రారే ॥

అనుపల్లవి

కుక్షిని బ్రహ్మాండములున్నదట వి-చక్షణుడట దీక్షా గురుడటశుభ॥

చరణము

లక్షణ లక్ష్యము గల శృతులకు ప్ర-త్యక్షం బౌనట-
శిక్ష బడి సభను మెప్పించు భక్త-రక్షకు డౌనట-
అక్షరస్థులయిన భజన పరులకే-అంతరంగు డౌనట-
సాక్షియై వెలయు త్యాగరాజ-పక్షకుడౌనట ముప్పదిరెండు ॥ ల ॥

౩౧౬. బిలహరి—చాపు

పల్లవి

నీవేగాని నన్నెవరు గాతురురా-నీరజదళ నయన ॥ నీ ॥

అనుపల్లవి

కావలసిన కోరిక లిచ్చి నన్ను చాల
కరుణించి బ్రోచే తల్లి తండ్రివి ॥ నీ ॥

చరణములు

మును మా వంశమున కలుగు పెద్దలు తపము-
లను జేసి యార్జించిన ధనము-
వినవయ్య బహు జన్మములను నే ననేక-విరుల వేల పూజించిన ఫలము॥ నీ॥
శరణాగత జన పాప జ్వాలనమును-శమన జేయు జల పూరిత ఘనను-
సురముని జన యోగి గణముల హృదయ-
సుగ్రహామా సచ్చిదానంద ఘనము ॥ నీ ॥
సాగర శయన నదులలో మేలైన-స్వర్ణనదీ స్నానంబున కల్గు ఫలము-
త్యాగరాజు వరమని బ్రహ్మాదులకు స-త్యము జేసిచ్చి బల్కిన తారకము॥

౩౧౭. శుద్ధసావేరి—రూపక

పల్లవి

కాల హరణ మేలరా హరే హే సీతారామ ॥ కా ॥

అనుపల్లవి

కాల హరణ మేల సుగుణ-జాల కరుణాల వాల ॥ కా ॥

చరణములు

చుట్టి చుట్టి పక్షులెల్ల చెట్టు నెతకు రీతి భువిని-
పుట్టగానె నీ పదముల బట్టుకొన్న నన్ను బ్రోవ ॥ కా ॥
పుడమున యోంతాడుకొన్న-భూమిని త్యాగంబు రీతి-
కడు వెలసి యున్న నీవు-గాక యెవరు నన్ను బ్రోవ ॥ కా ॥
దిన దినమును తిరిగి తిరిగి-దిక్కు లేక శరణు జొచ్చి-
తనువు ధనము నీదెయంటి-త్యాగరాజ వినుత రామ ॥ కా ॥

౩౫౮. శుద్ధసావేరి—ఆది

పల్లవి

ఒరుల నాడుకో వలసినదేమి-పరమ పావన శ్రీరామ ॥ ఒ॥

అనుపల్లవి

పరితాపము తాళక మొరలిడగా-కరుణ లేక నీవే నను జూడగ॥ ఒ॥

చరణములు

మంచివారి సహవాసము బాసి-కొంచెపు నరుల కొరకు నుతి జేసి-
యొంచిన కార్యము గూడని గాసి స-హించ కుండేది నా పేరువాసి॥ఒ॥
రాశియనుచు నరులను చేబూని-వాసి యుండేది భవాని-
యాశప్రియ నే నుందరాని-చేసిన కర్మ మనుకోవలెగాని ॥ ఒ ॥
దేవ త్యాగరాజ వినుత సనక-భావనీయ రఘుకుల తిలక-
ఈవరకును నాదు తనువలయక-నీవే తెలుసుకోవలెగాక ॥ ఒ ॥

౩౫౯. శుద్ధసావేరి—ఆది

పల్లవి

నీ కెవ్వరి బోధన ॥ నీ ॥

అనుపల్లవి

సాకేత రామ సన్ముని స్తోమ ॥ నీ ॥

చరణము

కలకలమని నాతో పలుక కున్నావు-
తలపు వేరైనది-త్యాగరాజ వినుత ॥ నీ ॥

౩౬౦. బేగడ—ఆది

పల్లవి

లోకావన చతుర పాహి మాం ॥ లో ॥

అనుపల్లవి

సాకేతాధిప సరస గుణాప్రమేయ సరసిజాసన-
సనందన వందితాంఘ్రి యుగ పద ర్జిత ముని శాప ॥ లో ॥

చరణములు

రాకాబ్జముఖ పరాకా చెంతకు-రాక తనకోగ్య తరమా పాకారి వినుత-
నీకాశించితి గాక నే నన్య మెంచను-నీదువాడనయ్య రామయ్య॥ లో ॥

నీలాకృతి గల నీ లావణ్యము-నీలాగని కనిపింపనే బాలార్కాభ సు-
చేలావృత నన్నేలుకో మనసు రాదిక-తాళ జాల న్యాయమా రామ ॥
చాపాదిగ పది రూపాలున గొను-
చాపాలంకృతసుందర అవనీపాద్భుతమగు-
నీ పాదము గతి శ్రీపతే వర-ద పాలిత త్యాగరాజ సార్వభౌమాఖిల॥ లో॥

౩౬౧. బేగడ—చాపు

పల్లవి

నీవేరా కుల ధనము సంతతము-నీవేరా జీవనము ॥ నీ ॥

అనుపల్లవి

ఈవరకును తెలియకున్న నా నేరము-
దేవర క్షమ జేసి దయతో నేలుకోర ॥ నీ ॥

చరణములు

మాధవ సతతానుజ వర సహిత-మంగళ కర పరమాద్భుత చరిత-
గాధి యాగ సంరక్షక సతత-గతిజాప్త నత జనావృత విధి వినుత ॥
సుజన నిచయ పాప క్షమ చండ్య సూర్య-స్వరజిత ఘన రవ మాధుర్య-
అజ ముఖారి సమర నిరుపమ శౌర్య-ఆనంద కంద సుందర సురవర్య॥
రాఘవ సర్వోన్నత స్వప్రకాశ-రమణీయ కర పాటిత లంకేశ-
త్యాగరాజ వర హృదయ నివేశ-తరణి శశాంక లోచన జానకీశ॥ నీ ॥

౩౬౨. బేగడ—త్రిపుట

పల్లవి

నీకు తనకు రణరణే భావము లేదనేరు ॥ నీ ॥

అనుపల్లవి

లేక నీకే దయ లేదో శ్రీరామ ॥ నీ ॥

చరణములు

చిన్న నాడాదిగ చిత్తమందు నెల-కొన్న వాడవై నా కోర్కె సాగకుంటే॥
కరగి కరగి పాద కమలమందు వ్రాల-కరుణించెనని నాపై కన్నెడ జేసితే॥
ఈ జన్మమున నాదు పూజల గైకొని-రాజిల్లు శ్రీత్యాగరాజుని మరచితే॥

3౬3. బేగడ—ఆది

పల్లవి

భక్తుని చారిత్రము వినవే మనసా సీతారామ ॥ భ ॥

అనుపల్లవి

ఆసక్తి లేక తా కోరుచు జీ-వన్ముక్తుడై యానందము నొందే॥ భ ॥

చరణములు

జప తపములు తా-జేసితి ననరాదు అదిగాక మరి-
కపటాత్ముడు మనమై బల్క రాదు-
ఉపమ తనకు లేక యుండవలె నని-ఊరయూర తిరుగగ రాదు-
చపల చిత్తుడై యాలు సుతులపై-సారెకు భ్రమ కారాదనే హరి॥ భ॥
భవ విభవము నిజమని యెంచగ రాదు అదిగాక మరి-
శివ మాధవ భేదము చేయగ రాదు-
భువనమందు తానే యోగ్యుడనని-బొంకి పొట్ట సాగగ రాదు-
పవనాత్మజ ధృతహా సీతాపతి-పాదములను యేమర రాదను హరి॥
రాజస తామస గుణములు కా-రాదు అదిగాకను అ-
వ్యాజమునను రాలేదన గారాదు-
రాజ యోగ మార్గము నీ చిత్తము-రాజూచుట విడవగ రాదు-
రాజ శిఖామణియైన త్యాగ-రాజ సఖుని మరవ రాదనే హరి॥ భ ॥

3౬౪. బేగడ—ఆది.

పల్లవి

నీ పద పంకజముల-నే నెరనమ్మినాను॥ నీ ॥

అనుపల్లవి

భూపాలుల గర్వంబు లణచు కొర-కాపరమేశ్వరు చాపము ద్రుంచిన॥

చరణములు

కోపముతో మును తాపసిచ్చిన-శాపము నాహల్య అనుదినము-
చాప రాతి తనుతాప మోర్వలే-నాపెను కని పరితాపము దీర్చిన॥ నీ ॥
వనరుహ తులిత నయన సంక్రందన- తనయుని బాధ సహింపని విరో-
చన సుతు మది కలిగిన భయ మెగయుట-
ఘనమగు దుందుభి పెనుతల దన్నిన ॥ నీ ॥

జ్యావర నుత జ్యాజావర బిడౌజ వర- జాశ్రిత త్యాగరా-
జావనాజ రుద్రావనీ సుర భావనియ్యౌ ముని జీవనానిశము ॥ నీ ॥

౩౮౫. బేగడ—దేశాది

ప ల్ల వి

నాదోపాసన చేసే శంకర-నారాయణ విధులు వెలసిరి ఓమనసా॥

అ ను ప ల్ల వి

వేదోద్ధరులు వేదాతీతులు-విశ్వమెల్ల నిండి యుండే వారలు॥ నా ॥

చ ర ణ ము

మంత్రాత్ముల యంత్ర తంత్రాత్ములు మరి-మంత్రములెన్నో గలవారలు-
తంత్ర లయ స్వరాగ విలోలులు-త్యాగరాజ వంద్యులు స్వతంత్రులు॥

౩౮౬. బేగడ—రూపక

ప ల్ల వి

గట్టిగాను నను చై-బట్టు దెన్నటికో ॥ గ ॥

అ ను ప ల్ల వి

పుట్టిన నాటనుండి-యిట్టి విధములే గాని ॥ గ ॥

చ ర ణ ము లు

గొప్ప తనము మనదని మద-మెప్పటికిని తల కెక్క--
తప్పు పనులు లాడుచు తా నుప్పరిల్లుచును-
తెప్పని యింగిత మెరుగక-మెప్పుల కాశించే యా-
చప్పని ప్రభువుల కడనను-త్రిప్పుట యేలరా యనుచును॥ గ ॥
వరమైన సజ్జనులను పరిచారకుల నెల్లను-
సరిజేసి దానమొసగి-పర మెంచకను-
కరి ధన మదములు కలిగిన-వరులను పూజించే యా-
తర మెరుగని ధనికుల యను-సరణ యేలరా యనుచును॥ గ ॥
శివ పూజలు మరిమరి మా-ధవ పూజలు నొనరించుచు-
భువి తా సరిజేసే వా-రె పీరనుచును యొంచే-
అవివేక ధన మత్తుల-శివ శివ వేడగ వద్దని-
కువలయ దళ లోచన సువి-భవ త్యాగరాజ వినుత॥ గ ॥

౩౬౭. బేగడ—రూపక

పల్లవి

సామికి సరి జెప్ప జాల వేల్పుల రామ ॥ సా ॥

అనుపల్లవి

నా మనసు నతనిపై-నాటి యుండగ నోరుల ॥ సా ॥

చరణములు

యేటి యోచనచాలు యెవ్వరికైతేలో(?)వాలు-
మాటలాడేదేమేలు మదికిదేపది వేలు ॥ సా ॥

తనకంటె కొంతో ముగ్ద తప్పదాడినపద్ద-
చనువు జేసునే ప్రౌగ్ద చల్లనిజూపుకద్ద ॥ సా ॥

అన్ని వేల్పులలోన నతని సరిగాన-
తన్ను బ్రోచిన ఘన త్యాగరాజ సఖుడైన ॥ సా ॥

౩౬౮. బేగడ—దేశాది.

పల్లవి

తనవారి తనము లేదా-తారకాధిపానన వాదా॥ త ॥

అనుపల్లవి

ఇనవంశ రాజుల కీగుణము-యెన్నడైన గలదా నాదుపై॥ త ॥

చరణములు

పేరపేర బిల్చి హారములు ప్రేమ-మీర మీరొసగ దేదా నాదుపై॥
అలనాడు యన్న మారగించు వేళ-బలు వానరుల బంతి నుండ లేదా॥
రామ రామ రామ రచ్చ సేయకుమీ-తామసంబు లేల త్యాగరాజనుత॥

౩౬౯. వివర్ధని—రూపక

పల్లవి

వినవే ఓమనసా-వివరంబుగ నే దెల్పెద ॥ వి ॥

అనుపల్లవి

మన సెరింగి కుమార్గమున-మరి పొరలుచు చెడవలదే ॥ వి ॥

చరణము

ఈ నడతలు పనికి రాదు-ఈశ్వర కృప కలుగ, బోదు-
ధ్యాన భజన సేయవె వర-త్యాగరాజు మనవి ॥ వి ॥

320. నాగానందిని—ఆది

పల్లవి

సత్త లేని దినము వచ్చెను ॥ స ॥

అనుపల్లవి

సత్త మాత్రమా సచ్చిత్త శాయి-సాకేత నిలయా దేవ ॥ స ॥

చరణము

కలిలోన ప్రథమ పాదములు-తల్లి తండ్రి గురు భక్తియు లేక-
పలుమారు దుష్కృత్యా బొనర్చ-వలెనా త్యాగరాజనుత దేవ ॥ స

321. గాంగేయభూషణి—దేశాది

పల్లవి

ఎవ్వరే రామయ్య నీ సరి-యెవ్వరే ॥ ఎ ॥

అనుపల్లవి

రవ్వకు తావు లేక సుజనులకు-రాజిగ రక్షించేవా ॥ ఎ ॥

చరణము

పగవానికి సోదరుడని యెంచక-భక్తి నెరిగి లంకా పట్ట మొసగగా
నగధర సుర భూసుర పూజిత వర-నాగ శయన త్యాగరాజ వినుత సరి॥

322. వాగధీశ్వరి—ఆది

పల్లవి

పరమాత్ముడు వెలిగె ముచ్చట-బాగ దెలుసుకోరే ॥ ప ॥

అనుపల్లవి

హరియట హరుడట సురులట నరులట-
అఖిలాండ కోటులట యిందరిలో ॥ ప ॥

చరణము

గగనానిల తేజో జల భూ మయమగు-మృగ ఖగ నగ తరు కోట్లులలో-
సగుణములో విగుణములో సతతము-సాధు త్యాగరాజాది శ్రితులలో॥

323. ఛాయానాట—ఆది

పల్లవి

ఇది సమయమురా-ఇనకుల తిలక॥ ఇ ॥

అనుపల్లవి

విదళిత కలి దుర్మద గజ గమన-మొదట బల్కినది నిజముగ జేయ॥

చ ర ణ ము

కలి పురుషుడు నాటకమున గట్టి దలచినాడు శ్రీత్యాగరాజనుత-
ఖల మతము లనే యాగములకు మే-కలుగ నరుల జేసు నీ దయ జూడ॥

౩౭౮. శూలిని—దేశాది

ప ల్ల వి

ప్రాణనాథ బిరాన బ్రోవవే ॥ ప్రా ॥

అ ను ప ల్ల వి

వేణు గానముచే పదియారు-వేల గోపికల పాలించేలే ॥ ప్రా ॥

చ ర ణ ము

వెన్న మీగడల వేడ్క- మీరగను-కన్న పిన్నవాండ్ల కడు పూరించి-
తిన్నగ వెలయు దివ్య రూపమా-చిన్నికృష్ణ దయ జేసి త్యాగరాజ ॥

౩౭౯. గానవారిధి—ఆది.

ప ల్ల వి

దయ జూచుట కిది వేళర-దాశరథే ॥ ద ॥

అ ను ప ల్ల వి

భయ వారణ మృగేశ జలజో-ద్భవ వార్తి హర మంజుళాకార నను॥

చ ర ణ ము

మును నీ వాన తిచ్చిన-పను లాసకును నే-
మనసారగ నిదానముగ స-ల్పినను వర త్యాగరాజాప్త నను ॥ ద ॥

౩౮౦. నాట—ఆది..

ప ల్ల వి

జగ దానంద కారక-జయ జానకీ ప్రాణ నాయక ॥ జ ॥

అ ను ప ల్ల వి

గగనాధిప సత్కులజ రాజ రాజేశ్వరా-
సుగుణాకర సుర సేవ్య భవ్య దాయక సదా సకల ॥ జ ॥

చ ర ణ ము లు

ఇంద్ర నీలమణి సన్నిభాపఘన-చంద్ర సూర్య నయ నాప్రమేయ వా.
గీంద్ర జనక సకలేశ శుభ్ర నా-గేంద్ర శయన శమనవైరి సన్నుత ॥

పాద విజిత మౌని శాప సవ పరి-పాల వర మంత్ర గ్రహణ లోల-
పరమ శాంత చిత్త జనకజాధిప-సరోజ భవ వరదాఖిల ॥ జ ॥
పురాణ పురుష నృవరాత్మ జాశ్రిత పరాధీన ఖరవిరాధ రావణ-
విరావణ అనఘ పరాశర మనో-హర, వికృత త్యాగరాజ సన్నుత ॥
సృష్టి స్థిత్యంతకార కామిత-కామిత ఫలద సమాన గాత్ర శ-
చీపతి నుతాబ్ధి మద హరానురా-గ రాజిత కథా సారహిత ॥ జ ॥
సజ్జన మానసాబ్ధి సుధాకర కు-సుమ విమాన సురసా రిపు కరాబ్జ-
లాలిత చరణావగుణా సురగ- ణాధమహరణా సనాతనాజనుత ॥ జ ॥
కరధృత శరజాలా సురమ-దాప హరణా వనీసుర సురావన-
కవీన బిలజమౌని కృత చరిత్ర-సన్నుఖ శ్రీత్యాగరాజనుత ॥ జ ॥
ఓంకార పంజర కీర పుర-హార సరోజ భవ కేశవాది-
రూప వాసవ రిపు జనకాంతక క-లాధర కలాధరాప్త ఘృణాకర శ-
రణాగత జనపాలన సుమనో ర-మణ నిర్వికార నిగమ సారతర ॥ జ ॥
అమర తారక నిచయ కుముద హిత-పరిపూర్ణానఘసుర సురభూ-
జ దధి పయోధి వాస హరణ-సుందరతర వదన సుధామయ వ-
చో బృంద గోవింద సానంద భూ-వరాజ రాప్త శుభకరానేక ॥ జ ॥
అగణిత గుణ కనక చేల-సాల విదళ నారుణాభ సమాన చర-
ణా పార మహిమాద్భుత సుకవిజన-హృత్సదన సురముని గణ విహిత కల-
శ నీరనిధిజా రమణ పాప గజ-నృసింహ వర త్యాగరాజాది నుత॥ జ ॥

322. నాట—ఆది

పల్లవి

నిన్నే భజన సేయువాడను ॥ ని ॥

అనుపల్లవి

పన్నగ శాయి-పరుల వేడలేను ॥ ని ॥

చరణము

స్నానాది జప తప యోగ-ధ్యాన సమాధి సుఖప్రద సీ-
తానాథ సకలలోక పాలక-త్యాగరాజ సన్నుత ॥ ని ॥

౩౭౮. వరాళి—ఆది.

ప ల్ల వి

కన కన రుచిరా-కనక వసన నిన్ను ॥ క ॥

అ ను ప ల్ల వి

దిన దినమును మనసున-చనువున నిన్ను ॥ క ॥

చ ర ణ ము లు

పాలుగారు మోమున శ్రీయపార మహిమ దనరు నిన్ను ॥ క ॥
బాలార్కాభిసుచేల మణిమయ- మాలాలంకృతకంధర సర-
సిజాక్ష వరకపోల సురుచిర కిరీటధర-సంతతంబు మనసారగ ॥ క ॥
సాపత్నిమాతయౌ సురుచిచే-కర్ణశూలమైన మాట వీనుల-
చురుక్కన తాళక శ్రీహరిని ధ్యానించి సుఖింపగ లేదా యటు ॥ క ॥
మృగమదలలామ శుభనిటిలవర జటాయు మోక్షఫలద పవమాన-
సుతుడు నీదు మహిమ దెల్ప-సీత దెలిసి వలచి సొక్క లేదా రీతి నిన్ను॥
కామించి ప్రేమమీర కరముల నీదు పాద కమలముల్ బట్టుకొను-
వాడు సాక్షి రామనామ రసికుడు కైలాస సదనుడు సాక్షి-
మరియు నారద పరాశర శుక శౌనక పురందర నగజా ధరజ-
ముఖ్యులు సాక్షిగాద సుందరేశ-సుఖ కలశాంబుధివా స్వాశ్రితులకే ॥
సుఖాస్పద విముఖాంబుధర పవనవిదేహ మానస విహారాప్త-
సురభూజమానిత గుణాంగ చిదానంద ఖగతరంగ ధృతరథాంగ-
పరమ దయాకర కరుణారస- వరుణాలయ భయాపహర శ్రీరఘుపతే॥
కలకలమను ముఖ కళ కలిగిన సీత-
కులుకుచు ఓర కన్నులను జూచే నిన్ను ॥ క ॥
సతతము ప్రేమ పూరితుడగు త్యాగరాజ-
నుత ముఖజిత కుముదహిత వరద నిన్ను ॥ క ॥

౩౭౯. వరాళి—ఆది

ప ల్ల వి

మరకత మణి వర్ణా రాము నన్ను-మరవక నా యన్న ॥ ॥

అ ను ప ల్ల వి

పరమపురుష బిన్న ప్రోవుము దే-వర శరణనుకొన్న ॥ ॥

చరణము

వరభక్త సువర్ణ వాహన కరుణారస పూర్ణ-
ధరణితనయకున్న ప్రేమ-రసము త్యాగరాజు కీవన్న ॥ మ ॥

౩౮౦. వరాళి—ఆది

పల్లవి

నోరేమి శ్రీరామ నిన్నాడ ॥ నో ॥

అనుపల్లవి

సారె సారెకును పాప కర్మములు-సల్పుచు నుండు నావంటి వానికి॥

చరణము

పాపులా గ్గురు వశ్యులుగాక-పల్లగిలించుచు తరుణులకై సీ-
తాపతి నీ నిజ భక్తియు తెలియని-త్యాగరాజునికి యొరులకై ॥ నో ॥

౩౮౧. నవనీత—ఆది

పల్లవి

లేమి దెల్ప పెద్ద-లెవరు లేరో ॥ లే ॥

అనుపల్లవి

ఆమహిమ లెల్ల మాని-యీ మహిలో బుట్టిరో ॥ లే ॥

చరణము

నీ రూపమున బూని మనసు-నిర్మలులై యుండలేదా-
దారాధరాభ శరీర-త్యాగరాజ వినుత ॥ లే ॥

౩౮౨. చంద్రజ్యోతి—ఆది

పల్లవి

శశివదన భక్త జనావన-శంకర నే తాళగలనా ॥ శ ॥

అనుపల్లవి

పశి తనమందే ముని యాగమున ని-
బాహు పరాక్రమమున నెరుగన రాకా ॥ శ ॥

చరణము

దిన దిన మాపాసన జప తప-ధ్యానములు యాగము వేళ మనసున బుట్టి-
ఘన డంభుని తోడను మారీచుడు-పని చెరిచిన యా త్యాగరాజార్చిత ॥

౩౮౩. నభోమణి—ఆది

పల్లవి

నాయెడ వంచన సేయకురా ఓరామ-
నలుగురికై నమ్మలేదుర శ్రీరామచంద్ర ॥ నా ॥

అనుపల్లవి

మాయపు మానవులను కోరి-మత్సరుడై తిరిగితినా-
దాయాదుల పోరైన గాని-దలచుచు వేడుకొన్న ॥ నా ॥

చరణము

వాదాడుచు బాలురు యెచ్చటి-వారన్న నిలురా బుద్ధి-
లేదా యన తాళిమి గలవారై తలిదండ్రులు జూచి-
మోదముతో తనయుల ముద్దు బెట్టి కౌగిలి గూర్చ-
లేదా అటు నే గాదా బ్రోతువె-త్యాగరాజ సన్నుత ॥ నా ॥

౩౮౪. చంద్రజ్యోతి—దేశాది

పల్లవి

బాగాయనయ్య నీ మాయ లెంతో-బ్రహ్మకైన కొనియాడ తరమా॥

అనుపల్లవి

ఈగారుడమును యొనరించుచును-నే గాదనుచు బల్కెదవు ॥ బా ॥

చరణము

అలనాడు కౌరవుల నణచమన-అలరి దోసమును నరుని జూచి పాప-
ఫలము నీకు తనకు లేదని చక్కక-ఫాలమున జూప లేదా త్యాగరాజనుత॥

౩౮౫. విజయశ్రీ—ఆది

పల్లవి

వర నారద నారాయణ-స్మరణానందానుభవము గల ॥ వ ॥

అనుపల్లవి

శరదిందు నిభాపఘనానఘ-సారముగాను బ్రోవు మిక ॥ వ ॥

చరణము

సకల లోకములకు సద్గురు డనుచు-సదా నే నతడనుచు హరియు-
ప్రకటంబుగ కీర్తి నొసగె నే-భాపుర త్యాగరాజనుత ॥ వ ॥

౩౮౬. పంతువరాళి—ఆది

పల్లవి

సుందర తర దేహం-వందేహం రామం ॥ సుం ॥

అనుపల్లవి

కుంద రదన మాప్తం కుముద శశాంకం-
కందర్ప శతకోటిం కాంతిమతి నిష్కళంకం ॥ సుం ॥

చరణములు

పతిత జన పావనం పరిపాలిత భువనం-శ్రుతి నికర సదనం సుందర వదనం-
యతి వర జీవనం ఇభ రాజ పాలనం ద్యుతి జిత దవామానం దీన జనావనం ॥
నవ దూర్వ దళ నీలం నందితామర జాలం-అవనత జన పాలంఅద్భుత నీలం-
భవభయహరణకాలం భక్తజనవత్సలం-
శివమద్వైతమమాలం శ్రీమత్కనకాభిచేలం ॥ సుం ॥
ఆగమ సంచార అఖిల లోకాధారం-వాగాధిప కుమారం వీరాధి వీరం-
రాగాదిసంహారం రాఘవముదారం-
త్యాగరాజహృత్సంచారం కారుణ్యపారావారం ॥ సుం ॥

౩౮౭. పంతువరాళి—ఆది

పల్లవి

వాడేరా దైవము మనసా ॥ వా ॥

అనుపల్లవి

ఆడిన మాటలు తప్ప డనుచును-ఆచంద్రార్కముగ కీర్తి గలిగిన ॥

చరణములు

దండి రక్కసుల మదమణచసుయా-ఖండ లాది సురకోట్లకు భూ-
మండల సుజనుల పాలింపను కో-దండ పాణి రూపముతో వెలసిన ॥
దారి తెలియ లేని యజ్ఞులకు భవ-నీరధి దాటి మోక్ష మందుటకు-
నీరజారి ధరు డుపదేశించే-తారక నామముతోను వెలసిన ॥ వా ॥
ధాత వినుతుడైన త్యాగరాజుని-చేత పూజలంది బాగుగ ప్ర-
ద్యోత నాన్వయమునను జనించి-సీతాపతి యని పేరు కలిగిన ॥ వా ॥